# కరీంనగర్ వార్త

సోమవారం 9, జనవరి, 2023 | 16 పేజీలు


## కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రజల కంటి సమస్యలు దూరం



మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి 2లో..

# నేతన్నల కళా నైపుణ్యం అద్భుతం..

- రాజన్న సిరిపట్టుకు విదేశాల్లో మంచి ఆదరణ
- దేశ, విదేశాల్లో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం
- వృత్తి నైపుణ్యం కోసం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి
- బ్రాండ్ తెలంగాణ ఫౌండర్, న్యూజిలాండ్ ఎన్ఆర్ఐ సునితా విజయ్
- సిరిసిల్లలో అపెరల్, టెక్స్‌టైల్ పార్క్‌ల పరిశీలన

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :**
సిరిసిల్ల నేత కళాకారుల నైపుణ్యం అద్భుతంగా ఉందని బ్రాండ్ తెలంగాణ ఫౌండర్, న్యూజిలాండ్ ఎన్ఆర్ఐ సునితా విజయ్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్, అపెరల్ పార్క్, వర్క్ షెడ్లను సందర్శించారు. చంద్రంపేట శివారులోని నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ కార్ఖానాను సందర్శించి రాజన్న సిరిపట్టు పట్టుచీరలను పరిశీలించారు. హరిప్రసాద్ తయారు చేసిన అగ్గిపెట్టెలో ఇమిడే చీర, వస్త్రంపై కెటిఆర్ చిత్రపటం, జి 20 లోగో తదితర వాటిని చూసి ముగ్దులయ్యారు. హరిప్రసాద్ కళా నైపుణ్యం అద్భుతమని ఆయనను అభినందించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సిరిసిల్ల నేతన్నలు తయారు చేసిన ఉత్పత్తులకు బ్రాండ్ తెలంగాణ మార్కెటింగ్ కల్పిస్తుందని, రాజన్న సిరిపట్టును కూడ ప్రమోషన్ చేస్తుందన్నారు.





2 లో..

## జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలి



2 లో..

- మసీదులను తవ్వాలన్న బండి సంజయ్‌పై చర్యలేవి
- గ్రామ దేవతలపై ప్రభుత్వం చిన్నచూపు
- చిన్నజీయర్ స్వామిని అరెస్టు చేయాలి
- 8 శాతం ఉన్న అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్‌లా....!!!
- బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జనగామ జిల్లాకు సర్ధార్ పాపన్న గౌడ్ పేరు పెట్టాలని, తెలంగాణలో సిఎం కేసీఆర్ ప్రగతిభవన్ కాళీ చేయల్సిందేనని, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గౌడన్నల ఆత్మీయ సమ్మేళనాన్ని హుజురాబాద్ నియోజకవర్గం బిఎస్‌పి పార్టీ అధ్యక్షులు పల్లె ప్రశాంత్ గౌడ్ అధ్యక్షతన జమ్మికుంట పట్టణంలోని శంకర నందన గార్డెన్‌లో ఆదివారం గౌడన్నల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హజరుకాగా ఘన స్వాగతం పలికారు.

## ఉపాధ్యాయురాలిని అభినందించిన జిల్లా కలెక్టర్



2లో..

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత హిందీలో రాసిన 116 బాలగీతాల పుస్తకాలను ఆదివారం జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.

## సింగరేణిని కాపాడుకునేందుకు నిరవధిక సమ్మెలకు సిద్ధం కండి

- టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం
- ఖని ప్రెస్‌క్లబ్‌లో ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సదస్సు



4లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
సింగరేణిని కాపాడుకునేందుకు నిరవధిక సమ్మెలకు సిద్ధం కావాలని టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండ రాం పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో

## బిజెపిని ఆర్ఎస్ఎస్ పెంచి పోషిస్తుంది



9లో..

- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు సిద్ధంగా ఉండాలి
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
బిజెపిని ఆర్ఎస్ఎస్ పెంచి పోషిస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. సిపిఐ పెద్దపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పెరక సతీష్ అధ్యక్షతన స్థానిక ఎన్ఎస్‌గార్డెన్‌లో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా చాడ వెంకట్ రెడ్డి

# నేతన్నల కళా నైపుణ్యం అద్భుతం...

మొదటి పేజీ తరువాయి...

సిరిసిల్ల నేతన్నల కోసం మంత్రి కెటిఆర్ చేస్తోన్న కృషి అద్వితీయమని సునితా విజయ్ కొనియాడారు. రాజన్న సిరిపట్టును కూడ మంత్రి కెటిఆర్ ప్రమోషన్ చేశారని తెలిపారు. న్యూజిలాండ్ ఎన్ఆర్ఐలు, బ్రాండ్ తెలంగాణ తరపున మంత్రి కెటిఆర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సిరిసిల్ల నేతన్నలు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న వస్త్రాలను తయారు చేయాలని కోరారు. రాజన్న సిరిపట్టు కోసం మంచి మంచి డిజైన్లతో సిరిసిల్ల నేతన్నలు పట్టు చీరలు తయారు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కూడ సిరిసిల్ల నేతన్నల కళా నైపుణ్యం పెంపొందించేకునేందుకు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సిరిసిల్ల అపెరల్ పార్క్ సమీపంలో రాజన్న సిరిపట్టు తయారీకి హరిప్రసాద్ లాంటి వారి కోసం ఒక యూనిట్ కేటాయించి ఇంకా చాల మంది వీవర్స్‌కు శిక్షణ ఇస్తే నైపుణ్యం ఉన్న నేత కళాకారులు తయారయ్యే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకెళతానని తెలిపారు. సిరిసిల్ల నేతన్నలు తయారు చేసే రాజన్న సిరిపట్టు చీరల ప్రదర్శనకు, ఉత్పత్తి చేయడానికి ఒక యూనిట్ కేటాయించాలని కోరారు. ఈ యూనిట్ కూడ ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతుందని నిర్వహణకు అవసరమైనవి బ్రాండ్ తెలంగాణ సమకూర్చుతుందని సునితా తెలిపారు. ఈ ఉత్పత్తులకు మార్కెటింగ్ కూడ తాము కల్పించి వచ్చే లాభం కూడ సిరిసిల్ల నేతన్నలకు చెందేలా తమ సంస్థ చర్యలు తీసుకుంటుందన్నారు. రాజన్న సిరిపట్టు పేరును రూపొందించి సిరిసిల్ల నేతన్న ఉత్పత్తులకు దేశ విదేశాల్లో మార్కెటింగ్ కల్పిస్తూ సిరిసిల్ల నేతన్నల కళా ప్రతిభను అంతర్జాతీయంగా చాటి చెబుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్‌లూం టెక్స్‌టైల్స్ కార్పోరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునితా విజయ్‌ను ఘనంగా సన్మానించారు.





## జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలి



మొదటి పేజీ తరువాయి...

అంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నివాళులు అర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... దేశంలో 8 శాతం ఉన్న అగ్రకులాల వారు రాజ్యాంగంలో 10 శాతం రిజర్వేషన్ తీసుకోవడం బహుజనులను దోపిడి చేయడమే అని అన్నారు. 52 శాతం ఉన్న బహుజనులకు కేవలం 27 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిసి హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత కేవలం 6 నెలల్లో 70 కోట్ల రూపాయలను మద్యం స్కాంలు సంపాదించిందని ఆరోపించారు. బహుజన పోరాట యోధుడు సర్వాయి పాపన్న పోరాట వారసత్వాన్ని కొన సాగించాలని పిలుపునిచ్చారు. యాదాద్రి, రాజన్న పేర్లు పెట్టినప్పుడు పాపన్న గౌడ్ పేరు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. గౌడన్నల జనాభా 8 శాతం ఉంటే బడ్జెట్‌లో వారి వాటా ఎనిమిది శాతం ఎందుకువ్వడం లేదని ప్రశ్నించారు. ప్రమాదానికి గురైన గౌడన్నలకు 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మా పోరాటం తర్వాతనే పాపన్న గౌడ్ విగ్రహం ట్యాంక్ గౌడ్‌పై పెడుతున్నారని, అధికారికంగా జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నారని అన్నారు. యాదాద్రికి 1200 కోట్లు ఇచ్చిన కేసీఆర్ కాటమరాజు, ఎల్లమ్మ తల్లి, కొమురవెల్లి మల్లన్న, శైవ ఆలయాలను ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. హిందూ దేవుళ్ళపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. బైరి నరేష్‌ను అరెస్టు చేసిన పోలీసులు దేవుళ్ళ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన చిన్నజీయర్ స్వామి, రాంగోపాల్ వర్మ వంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, అలాగే మసీదు తవ్వాలన్న బండి సంజయ్ ని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. కోటగిరిలో ఉపాధ్యాయునిపై దాడి చేసిన వ్యక్తులపై పిడి యాక్ట్ ఎందుకు నమోదు చేయలేదని, బిసి రిజర్వేషన్లు పెంచలేకనే ప్రభుత్వం శీతకాల అసెంబ్లీని రద్దు చేస్తున్నారని పేర్కొన్నారు. మద్యం పాలసీలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, గీతన్నల బంధు పెట్టాలని, బడ్జెట్‌లో గీతన్నలకు 32 వేల కోట్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సాంబ శివ గౌడ్, రాష్ట్ర నాయకులు జక్కని సంజయ్, ఊరుమల్ల విశ్వం, మాదారపు రవి, మహిళా కన్వీనర్ శిరీష, స్వప్నగౌడ్, స్వరూప, శారద, జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు బిక్షపతి గౌడ్, బాలవర్ధన్ గౌడ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయురాలిని అభినందించిన జిల్లా కలెక్టర్



మొదటి పేజీ తరువాయి...

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ ఉపాధ్యాయురాలు సునీతను అభినందించారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇలాంటి పుస్తకాలు పాఠశాల స్థాయి పిల్లలకి అందుబాటులో ఉంటే చాలా ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాయంపేట ఉపాధ్యాయులు బిజిలి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆశాల సేవలు మరువలేనివి

### జిల్లా 3వ మహాసభలో మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 8, ప్రభాతవార్త :



ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఆశా వర్కర్‌లు అందిస్తున్న సేవలు ఎనలేనిని, వారు అందిస్తున్న సేవలు మరువలేనివని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం పేర్కొన్నారు. బీఆర్ఎస్ కెవి యూనియన్ ఆధ్వర్యంలో గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘం (ఆశా) ఖమ్మం జిల్లా 3వ మహాసభకు వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ప్రజలకు ఆశాలు అందిస్తున్న సేవలు మరువలేనివి. సొంత అక్కగా, చెల్లిగా ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాలు ఆయా ఇంటింటికి అందిస్తు వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారన్నారు. ముఖ్యంగా కోవిడ్ కాలంలో మీరు అందించిన సేవలు మరువలేనివి. మీరు లేకుంటే కోవిడ్ క్లిష్ట పరిస్థితులలో లక్షల మంది ప్రాణాలను కాపాడి ఆశాల సేవలు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టిందని చెప్పారు. కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా పరీక్షలు, మందులు అందజేయబడుతున్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా పేదలు అత్యధికంగా నివసించే బస్తీలలో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసి పేదల ముంగిటికి ప్రభుత్వ వైద్య సేవలు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇందులో కూడా సుమారు 56రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళి కేవలం పరీక్షలు కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని, పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రూ. కోట్ల వ్యయంతో అత్యాధునిక పరికరాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల అమలులో స్మార్ట్ ఫోన్‌లు, ఆశా వర్కర్‌లకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. టీఆర్ఎస్‌కెవి రాష్ట్ర నాయకులు రాంబాబు, జిల్లా అధ్యక్షురాలు కరుణ, నాయకులు పాల్వంచ కృష్ణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామాలయానికి పోటెత్తిన భక్తజనం



కన్నులపండువగా భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి నిత్యకళ్యాణం



భద్రావలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆదివారం భక్తులతో నిండిపోయింది. దేవస్థాన పరిసర ప్రాంతమంతా రామ నామమంతా మారుమ్రోగింది. అనేక మంది దంపతులు శ్రీస్వామి వారి ఆర్జిత సేవల్లో పాల్గొని తరించారు. అభిషేకం, గోత్ర నామార్చనలు చేయించుకున్నారు. అనంతరం శ్రీస్వామి వారి నిత్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేల తాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ



మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు. అదేవిధంగా దేవస్థాన ప్రాంగణంలోని భద్రమహర్షి దేవాలయం, శ్రీలక్ష్మీతాయారమ్మతల్లి, శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మైక్రో ఫైలేరియా క్రిముల గుర్తింపు స్పెషల్ డ్రైవ్

**నడిగూడెం, జనవరి 08 ప్రభాతవార్త**



బోద వ్యాధికారక మైక్రో ఫైలేరియా క్రిములను గుర్తించేందుకు మండల కేంద్రమైన నడిగూడెంలో శనివారం రాత్రి త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి రక్త నమూనాలను సేకరించినట్లు వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. వీటిని పరిశీలన నిమిత్తం పంపినట్లు తెలిపారు. రాత్రి పూట బోదవ్యాధిగ్రస్తుల సమీప ఇండ్ల చుట్టూ ప్రత్యేక నమూనాలను సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, అంజయ్య, కళావతి, విజయ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీల ఎన్నిక

**చిట్యాల రూరల్, జనవరి 08 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ



సమావేశం శనివారం రాత్రి పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అనుబంధ సంఘాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చొల్లేటి సాయిరాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చుక్క గణేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా కోనేటి కృష్ణయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు అశోక్, కార్యదర్శి దేశపాక మధు, వార్డు సభ్యులు మామిడి నగేష్, సీనియర్ నాయకులు శిరస్సు ముత్యాలు, ఇద్దయ్య, బోయ లింగస్వామి, నరేష్, భూషి, శేఖర్, ఎల్లయ్య, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**మర్రిగూడ, జనవరి 07 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో చెన్నకేశవ యూత్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి తండ్రి వేమిరెడ్డి లక్ష్మారెడ్డి 8వ



వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 21 నుండి నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. మొదటి బహుమతిని మర్రిగూడ తూర్పు తండా జట్టు గెల్చుకుంది. రెండవ బహుమతిని నిర్వాహక జట్టు గెల్చుకుంది. మొదటి బహుమతి కింద రూ. 20600, ద్వితీయ బహుమతి రూ. 15 వేలు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ. 5116 నగదు బహుమతితో పాటు షీల్డ్‌ను వంశీ గెల్చుకున్నారు. వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, పిట్టల శ్రీనివాస్, కొల్కులపల్లి యాదయ్య, దేవరకొండ సత్తయ్య, పగడాల యాదయ్య, పంతంగి సుధాకర్, మహేశ్వరం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపిటిసిలు

**రామడుగు ప్రభాతవార్త:**



మండలంలోని గుండి గ్రామంలో ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన బ్రిడ్జి మంజూరు చేయించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు ఆదివారం గుండి ఎంపిటిసి సభ్యులు మద్దె శ్యామ్ సుందర్ గౌడ్‌తో పాటు ఎంపిటిసిలు ఏడవెల్లి నరేందర్, వంచ మహేందర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు ఎడవెల్లి పాపిరెడ్డి, పుదూరి మల్లేశం, కనుకయ్య, రాజశేఖర్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా

**అనంతగిరి, జనవరి 08 ప్రభాతవార్త**



గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని కౌండిన్య గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కెఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో కల్లు గీత కార్మికులకు మంజూరైన నూతన లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో గీత కార్మికుల లైసెన్స్ కొరకు ఎన్నో వ్యయ ప్రయాసలు పడే వారని, నేడు అటువంటి ఇబ్బందులు లేకుండా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రోత్సాహంతో జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహకారంతో తాను అర్హులైన గీత కార్మికులందరికీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికీ లైసెన్స్‌లు మంజూరు చేయిస్తున్నానన్నారు. గత 30 సంవత్సరాలుగా కల్లుగీత కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందజేసేందుకు నిరంతరాయంగా తన వంతు సేవ చేస్తున్నానన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం గీత కార్మికులకు లైసెన్స్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనను గ్రామస్తులు ఘనంగా గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ఉయ్యాల వీరయ్య, గౌడ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని రాములు, ఉపాధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, గ్రామ ఉపసర్పంచ్ ఎలుగూరి సైదమ్మ, అలవాల వీరయ్య, యూత్ అధ్యక్షుడు ఉయ్యాల నవీన్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ కింద నేరడ పాఠశాల ఎంపిక

**చిట్యాల రూరల్, జనవరి 08 ప్రభాతవార్త**

జాతీయ నూతన విద్యా విధానం అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎంశ్రీ) పథకానికి చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎంపికైందని ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న వంటశాల, గతంలో ఏర్పాటు చేసిన నీటి ఇంకుడు గుంతలు, తాగునీటి సౌకర్యం, లైబ్రరీ, సేఫ్టీ ప్లెడ్జ్, భోధన వసతి ప్రాంగణం, పాఠశాల పరిసరాల పరిస్థితులు, అప్లికేషన్స్‌తో పాటుగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పూర్తి స్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థలో అవసరమైన మార్పులు తీసు కొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా ఈ పాలసీ లక్షణాలు సాధించే దిశగా పీఎం శ్రీ యోజనలో దేశ వ్యాప్తంగా 14500 పాఠశాలలను పీఎంశ్రీ యోజన పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేశారన్నారు. ఈ పథకంలో పాఠశాలలోని డిజిటల్ భోదనా పద్ధతితో పాటు ప్రయోగశాల, గ్రంథాలయంతో పాటు, క్రీడా సౌకర్యాలతో పాటు ఆధునిక మౌళిక వసతులు కల్పించ నున్నారని తెలిపారు. ఈ పథకంలో చిట్యాల కాంప్లెక్స్ పరిధిలోని ఈ పాఠశాల ఎంపిక కావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, బైరెడ్డి మధుమతి, సిఆర్‌పి జాన్‌కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



# మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రుక్మాపూర్ గురుకుల పాఠశాలలో 10వతరగతి 2007 వ సంవత్సరం చదివిన మిత్రుడు కల్లెపెల్లి సురేష్ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకోవడంతోతన ఆత్మకు శాంతి చేకూరాలని మిత్రులైన వారందరూ కలిసి తమ వంతుగా 25000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వార్డు కౌన్సిలర్ కొత్తూరి మహేష్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎవైఎస్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మిత్రబృందం భక్తు విజయ్, తాళ్లపల్లి శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిపికి ఇండియన్ ఐకాన్ అవార్డు

**చొప్పదండి ప్రభాతవార్త:**




చొప్పదండి మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఐకాన్ 2023 అవార్డును అందుకున్నారు. ఈ మేరకు కరీంనగర్‌లోని ఫిల్మ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ సంస్థ అవార్డును ఆదివారం అందజేశారు. సావిత్రిబాయ్‌పూలే జయంతిని పురస్కరించుకునిఈ అవార్డును అందజేసినట్లు లయన్స్ క్లబ్‌తోపాటు వివిధ రంగాలలో సేవలు అందిస్తున్నందుకు కృష్ణహరికి అవార్డును ఫౌండేషన్ చైర్మెన్ విజర్ శ్రీనివాస్ రాజు, ఫుడ్ కార్పోరేషన్ సభ్యులు ఒరుగంటి ఆనంద్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్రరాజులు అందజేశారు. కాగా ఇండియన్ ఐకాన్ అవార్డును కృష్ణహరి అందుకోవడం పట్ల ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, సింగిల్ విండో చైర్మెన్లు మినుపాల తిరుపతిరావు, వెల్మ మల్లారెడ్డి, ఆర్నకొండ సర్పంచ్ దామెర విద్యాసాగర్ రెడ్డి, నాయకులు ఎడవెల్లి జనార్ధన్, దీకొండ బాబు, పద్మశాలి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

**కోదాడ రూరల్, జనవరి 08 ప్రభాతవార్త**

వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ దేశవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో వాసవి క్లబ్ కోదాడ నూతన కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భావితరాలకు ఉపయోగపడే విధంగా సామాజిక సేవా సంస్థలను స్థాపించిన మహనీయుల ఆలోచనలు అభినందనీయమన్నారు. తోటి వారికి ఎంతో కొంత సేవ చేయాలనే సంకల్పంతో 1996లో మొదలైన వాసవి క్లబ్ సంస్థ నేడు వేలాది మంది సభ్యులతో అభివృద్ధి చెందడం గర్వకారణమన్నారు. ప్రతి వ్యక్తి పేదవాడిగా పుట్టడం తప్పు కాదని, పేదవానిగానే చనిపోవడం సరికాదన్నారు. ఈ సందర్భంగా వైస్ గవర్నర్ రాచర్ల కమలాకర్ దాతృత్వంతో ఏర్పాటు చేసిన వెట్ గ్రైండర్‌ను పేద మహిళలకు అందజేశారు. ఎఈ కార్యక్రమంలో ఆర్‌సీలు విజయశేఖర్, జగిని ప్రసాద్, వైస్ గవర్నర్ రాచర్ల కమలాకర్, మాజీ అధ్యక్షుడు చల్లా లక్ష్మీనర్సయ్య, డిఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, గరిణె కోటేశ్వరరావు, గరిణె శ్రీధర్, యర్రా శ్రీనివాసరావు, రాయపూడి వెంకటనారాయణ, పబ్బా గీత, యాదా రాణి, ఆర్యవైశ్య పట్టణ ప్రముఖులు, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులతో ఆసుపత్రి వైద్య సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ సూచించారు. ఆదివారం జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. రక్త కణాలు తగ్గి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొండ రవీందర్‌ను జడ్పీ చైర్మన్ పరామర్శించారు. గ్రేడ్ 1 సివిల్ కాంట్రాక్టర్ గంట నర్సయ్య దురదృష్ట వశాత్తు మృతి చెందడంతో ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద ఉన్న వారి కుటుంబ సభ్యులను



ఎమ్మెల్యే ఓదారుస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు జిల్లా ఆసుపత్రిని పరిశీలించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసు కున్నారు. ఆ సుపత్రి వెనుక భాగంలో డంపింగ్ యార్డ్‌లో ఉన్న చెత్తను పూర్తి స్థాయిలో తొలగించి ప్లే గ్రౌండ్‌లా తయారు చేసినందుకు డిసిహెచ్ఎస్ డాక్టర్ కె.శ్రీధర్‌ను అభినందించారు. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ కె.శ్రీధర్, సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

## క్యాలెండర్, డైరీ అవిష్కరణ

కరీంనగర్, ప్రభాతవార్త :



బ్రహ్మణ ప్రొఫెషనల్ ఆఫీసర్స్ అసోయేషన్ అధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు ఆదివారం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మణుల విద్యా, ఉపాధి రంగాల్లో అవకాశం కల్పిస్తూ బ్రహ్మణుల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. బ్రహ్మణులు ఐక్యతగా సిఎం కెసిఆర్‌కు వెన్నంటి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ కంకటి మాధవరావు,టిఎన్జీవో మాజీ అధ్యక్షులు రామ్‌కిషన్‌రావు, అఖిల బ్రహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి పురం ప్రేమ్ చందర్‌రావు, సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ రాంమోహన్‌రావు, లక్ష్మణ్‌రావు, ఉపాధ్యక్షులు జివి రంగారావు, సీనియర్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, జర్నలిస్టు శ్రీనివాసరావు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ సంబంధిత వ్యాధితో డ్రైవర్ మృతి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన కోళ్ల రవీందర్ (36) కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆదివారం మృతి చెందాడు. వృత్తి రిత్యా డ్రైవర్‌గా కొనసాగుతున్న రవీందర్ గత సంవత్సర కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతూ అనేక ఆసుపత్రులు తిరిగి అప్పుల పాలయ్యాడు. అయినప్పటికీ వ్యాధి నయం కాకపోవడం, ఈ క్రమంలో పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతునికి భార్య మంజుల, ఇద్దరు పిల్లలు బిట్టు, తేజ ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కును కొల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో పడింది. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. 1990-91 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఒకే చోట కలుసు కున్నారు. దాదాపు 32 ఏళ్ల తర్వాత విద్యార్థులంతా ఒకేచోట కలవడంతో వారి సంతోషానికి అవదులు లేకుండా పోయాయి. సుదీర్ఘ విరామం తర్వాత కలిసిన విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. క్షేమ సమాచారాలు తెలుసుకోవడంతో విద్యార్థి దశలో ఉన్న సమమంలో చేసిన చిలిపి పనులను గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో చదువులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పచర్ అనుపాటి భారతి,ఎంపీటీసీ లింగంపల్లి లక్ష్మి, మాజీ సర్పంచ్ బాపురెడ్డి,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వాకర్స్‌కు టీషర్ట్స్ బహుకరణ

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని ఎస్‌కెఎన్ఆర్ డిగ్రీ కళాశాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు నేషనల్ ఇన్సూరెన్స్ అడ్వైజర్,డెవలప్మెంట్ ఆఫీసర్ రామేశ్వరరావు ఆదివారం ఉచితంగా టీషర్టులను బహుకరించారు.అలాగే టీషర్ట్లు అందించినందుకు రామేశ్వరరావును వాకర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానించారు.అనంతరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్,వార్డు కౌన్సిలర్లు తోట మల్లికార్జున్,కూతురు రాజేష్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర నర్సయ్య,ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని కాపాడుకునేందుకు నిరవధిక సమ్మెలకు సిద్ధం కండి

**- టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండ రాం - ఖని ప్రెస్‌క్లబ్‌లో ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సదస్సు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిని కాపాడుకునేందుకు నిరవధిక సమ్మెలకు సిద్ధం కావాలని టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండ రాం పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్య వేదిక పోరాటాల ద్వారా సింగరేణిని కాపాడుకోవాలని అన్నార. ఇది ఒక ముందు అడుగు అని అన్నారు. సింగరేణి లేని తెలంగాణ అభివృద్ధి లేదని అన్నారు. ఉపాధికి,



వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి సింగరేణి పునాది అని, సింగరేణిని ప్రైవేటీకరించడం అంటే ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయటమే అన్నారు. తెలంగాణ వస్తే ఆంధ్ర పాలకుల దోపిడీ పోతుందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అనుకున్నామని, కానీ పర్మినెంట్ కార్మికులను కుదించారని, తిరిగి 30వేల మంది కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారని, ఇది శ్రమ దోపిడీ అని అన్నారు. ఓసి గనుల స్థానంలో భూగర్భ గనులను ఆధునిక టెక్నాలజీతో ప్రారంభిస్తే పర్యావరణ విధ్వంసం అవు తుందని, ఉపాధి అవకాశాలు పెరుగు తాయని, టిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరిస్తుందని, కేంద్రం వేలం వేసే పద్ధతిని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్, టి.శ్రీనివాస్, విమలక్క, ఎంకె.బోస్‌లు బొగ్గు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సింగరేణి పోరాటాలు సరిపోవని, దేశ వ్యాపిత బొగ్గు గనుల నిరవధిక సమ్మెలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని, ఐక్య వేదిక సంఘాలకు ఓట్లు, సీట్లు పంచాయతీ లేదని, సింగరేణి మనుగడకై చిత్తశుద్ధితో పని చేస్తామని అన్నారు. సదస్సులో నాయులు సార య్య, బి.క్రిష్ణ, కామెర గట్టయ్య, జి.రామయ్య, మణిరామ్ సింగ్ తదితరులున్నారు.

కోరుట్ల వార్త

## నిరుపేద ఆర్యవైశ్యులను ప్రభుత్వం అదుకోవాలి

కోనరావుపేట,ప్రభాతవార్త



నిరుపేద ఆర్యవైశ్యులను ప్రభుత్వం అదుకోవాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సిద్ధంశెట్టి శ్రీనివాస్ కోరారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి అందిస్తున్న సబ్సిడి రుణాలను తమకు కూడా వర్తింప జేయాలన్నారు. ఆర్థిక బలోపేతం కావడానికి ప్రభుత్వం రుణాలు అందించి, వైశ్యులను ప్రొత్సహించాలన్నారు. తమలో కూడా నిరుపేదల వైశ్యులు ఉన్నారని, వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలన్నారు.వైశ్యులంతా ఐక్యంగా ఉండి సమస్యల సాధన కోసం పోరాటం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో చేపూరి అశోక్,అనంతుల శ్రీనివాస్, పబ్బ సుధాకర్,జొన్నల చిన్న శ్రీనివాస్, జొన్నల రాజేందర్, శ్రీరాములు, బొమ్మ సంతోష్,బొమ్మ శ్రీనివాస్,దొంతుల రాజులు ఉన్నారు.

## శాంతి భద్రత పరిరక్షణలో బ్లూకోల్ట్ పాత్ర కీలకం కావాలి

**- సిఐ బొల్లం రమేష్**

హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :



శాంతి భద్రత పరిరక్షణలో బ్లూకోల్ట్ పాత్ర కీలకం కావాలని సిఐ బొల్లం రమేష్ అదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బ్లూకోల్ట్ సిబ్బందికి జాకెట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాత్రి వేళల్లో పెట్రోలింగ్ సక్రమంగా నిర్వహించిన నేర నియంత్రణకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపై నుంచి పడటంతో గీత కార్మికునికి గాయాలు

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని ఈసాలతక్కళ్లపల్లి గ్రామానికి చెందిన బైరి రాములు గౌడ్ ఆదివారం ప్రమాదానికి గురయ్యారు. గీత కార్మికునికిగా ఉన్న బైరి రాములు ఆదివారం కల్లు గీసేందుకు చెట్టుపైకి ఎక్కాడు. ఈ క్రమంలో కాలు జారి కిందపడిపోయాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిన బాధితున్ని 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రాములు గౌడ్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మరో ప్రైవేట్ ఆసుపత్రికి మారి మెరుగైన చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటన పట్ల సర్పంచ్ ముక్కెర రాజకుమారీ శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు.

# జగిత్యాల వార్త

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కొప్పుల దంపతులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హన్మకొండ పర్యటనలో భాగంగా ఆదివారం హన్మకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి అమ్మవారని కుటుంబ సభ్యులతో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దర్శించుకున్నారు. శ్రీ భద్రకాళి అమ్మవారిని మంత్రి మంగళవారం ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అధికారులు,వేద పండితులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అనంతరం వేద పండితులు మంత్రికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రి వారి వెంట రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి స్వాగతం పలికిన రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ డా. కె. వాసుదేవరెడ్డి.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా భూమయ్య నియామకం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ కొత్తవాడలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షునిగా నక్క భూమయ్య, ఉపాధ్యాక్షునిగా అక్కినపల్లి రమేష్,కార్యదర్శి నక్క సురేష్, సహాయ కార్యదర్శి మాంకాళి అజయ్,కోశాధికారిగా నక్క రాకేష్‌లు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ నియామకానికి కృషి చేసిన సంఘ సభ్యులకు నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వినయ్ భాస్కర్‌తో కలిసి స్వాగతం పలికిన రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ డా. కె. వాసుదేవరెడ్డి.

## బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సీపతి రమేష్‌పటేల్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో శని వారం రోజున బిసి ముఖ్య నాయకుల సమావేశం ఎంపి ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కోమన్‌పల్లి గ్రామస్తుడైన మున్నూరుకాపు కులస్తుడు సీపతి రమేష్ పటేల్ వివిధ సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములైనందుకు సీపతి రమేష్‌ను బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు .బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ సూచన మేరకు సీపతి రమేష్ పటేల్‌ను రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ వీరిని నియమించడం జరిగింది. వీరి నియామకం తేది 08-01-2023 నుండి అమల్లోకి వస్తుందని రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్

జగిత్యాల,ప్రభాతవార్త :



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే మహిళా సాధికారత సాధించిన వారౌతారని జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ అన్నారు. ఆదివారం పట్టణ మేరు సంఘం ఆధ్వర్యంలో సంక్రాతి ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మేరు మహిళలకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం మంచి శుభపరిణామమని, మహిళల కోసం ప్రభుత్వం తరపున మహిళ సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు, స్త్రీనిధి రుణాలు ఇవ్వడం జరుగుతుందని, వివిధ రకాల యూనిట్ల ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, అందుకోసం తన వంతు సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మేరు మహిళలు వేసిన మూడు ఉత్తమ ముగ్గులకు ప్రథమ బహుమతి గట్ల జాన్సీ రాణి, ద్వితీయ బహుమతి రామగిరి హారిక, తృతీయ బహుమతి రాపర్తి రాధికలకు పాల్గొన్న 40 మంది మేరు మహిళలు, యువతు లకు, పిల్లలకు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు దాసరి లావణ్య ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు మాడిశెట్టి మల్లేషం, జిల్లా అధ్యక్షుడు గట్ల రమేష్, పట్టణ ఉపా ధ్యాక్షుడు రాగిల్ల నారాయణ, ప్రధాన కార్యదర్శి రాపర్తి గణేష్, సహాయ కార్యదర్శి రాపర్తి రమ, కోశాధికారి మ్యాతరి మహేష్, జిల్లా కోశాధికారి రామగిరి శ్రీనివాస్, ప్రశాంత్, బహుమతుల ప్రధాతలు మాడిశెట్టి స్వప్న శ్రీనివాస్, వోదెల కమల గంగాధర్, మాజీ కోశాధికారి గట్ల రాధకిషన్, కొక్కు శ్రీనివాస్, సంఘ శ్రీధర్, గట్ల మాధవిప్రతాప్, పొల్కం గంగభవానిగంగాధర్, వోదెల యమున శంకరయ్య, పలువురు మేరు మహిళలు, సభ్యులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు భృతి చెల్లించాలి

జగిత్యాల,ప్రభాతవార్త :

నిరుద్యోగులకు భృతి చెల్లించాలని ఉమ్మడి జిల్లా టీ బిసి నిరుద్యోగుల జేఏసి ప్రభుత్వం కోరుతూ తీర్మానం చేసింది. ఆదివారం ఉమ్మడి జిల్లా టిబిసి నిరుద్యోగ జేఏసి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నేతాజీ కాలేజి సమావేశ మందిరంలో ఉద్యోగ నియామకాలు పారదర్శకత అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిబిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, సభాధ్యాక్షులు ఉమ్మడి జిల్లా టిబిసి నిరుద్యోగ సంక్షేమ జేఏసి అధ్యక్షుడు ధోనూరి భూమాచారి వహించారు. ఈ సందర్భంగా సావిత్రిభాయి పూలేకి అండగా బాలికల విద్యకోసం కృషి చేసి ఆ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇచ్చిన ఫాతిమా షేక్ జయంతిని ఘనంగా నిర్వహించి హరి అశోక్ కుమార్, దోనూరి భూమాచారి, బండారి విజయ్, సింగం భాస్కర్‌లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటివరకు 1,32,899 ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. రాష్ట్రంలో అర్హులైన లక్షమందిలో సగటున 1,643 మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. నిరుద్యోగులకు భృతి చెల్లించాలని కోరారు. టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగాల నియామకంలో దళారులను నమ్మి మోసపోవద్దని, పూర్తిగా పారదర్శకంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా టిబిసి నిరుద్యోగ జేఏసి అధ్యక్షుడు దోనూరి భూమాచారి, టిబిసి జేఏసి విద్యార్థి జేఏసి అధ్యక్షుడు ప్రకాష్, కార్యదర్శి సుగుణాకర్, నిరుద్యోగ సంక్షేమ జేఏసి ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి

### టిబిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని టిబిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో టిబిసి జేఏసి ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ 2023 క్యాలెండర్లను, డైరీలను హరి అశోక్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 56 శాతం జనాభా ఉన్న బిసిలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 18 శాతం వాటా దక్కడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ కృష్ణ, కార్యదర్శి భూమయ్య, కోశాధికారి కె. గంగాధర్, జిల్లా, డివిజన్, మండలాల ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రవాస భారతీయ దినోత్సవ వేడుకలకు తరలివచ్చిన గల్ఫ్ కార్మికులు

### వందలాది కార్మికులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన భారత ప్రభుత్వం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



భారతదేశంలో నిర్వహిస్తున్న ప్రవాస భారతీయ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు గల్ఫ్ నుండి కార్మికులు తరలివచ్చారని ఇండియన్ పీపుల్స్ ఫోరం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కుంభాల మహేంధర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 8 నుండి 10 వరకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లోని 17వ ప్రవాస భారతీయ దినోత్సవ వేడుకలను భారత ప్రభుత్వం ఘనంగా నిర్వహించనుందని తెలిపారు. మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుండి భారత్ తిరిగి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్‌పాయ్ హయాంలో ప్రవాస భారతీయ దినోత్సవ వేడుకలను ప్రారంభించా రన్నారు. ఈ వేడుకలను విదేశాల్లో వ్యాపారం చేస్తున్న ప్రవాస భారతీ యులను ఆహ్వానించి ప్రవాస భారతీయలు ఎదుర్కోంటున్న సమస్యలు, భారతదేశంలో విదేశీ పెట్టుబడులు, దేశాభివృద్ధిలో ప్రవాస భారతీయుల పాత్ర తదితర అంశాలపై చర్చించడం జరగుతుందన్నారు. భారత ప్రభుత్వం పూర్తి ఖర్చులను భరించి గల్ఫ్‌లో పనిచేస్తున్న భారతీయ కార్మికులను మూడు ప్రత్యేక విమానాల్లో తీసుకురావడం జరిగిందన్నారు. యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుండి ఇండియన్ కౌన్సిలేట్ ఆధ్వర్యంలో సుమారు వందలాది గల్ఫ్ కార్మికులు శనివారం రాత్రి బయలుదేరి రాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఎక్కువ మంది కార్మికులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారని తెలిపారు. దుబాయ్‌లోని భారత కౌన్సిలేట్ కార్యాలయం వారికి గల్ఫ్ కార్మికుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఇండియన్ పీపుల్స్ ఫోరం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కుంభాల మహేంధర్ రెడ్డి తెలిపారు.

### హుజూరాబాద్ నియోజకవర్గం బీసీ సంక్షేమ

## సంఘం ఇన్చార్జ్‌గా ఇంగిలే రామారావు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం ఇన్చార్జ్‌గా ఇంగిలే రామారావును నియమించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం రావాలనేది బీసీ సంక్షేమ సంఘం లక్ష్యమని, అందుకు బీసీలందరూ ఒక్కటై ఏకతాటిపై నడవాలని, రాజ్యాధికారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గాదె గుణసాగర్, శివ, కిరణ్, పరమేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల ఆరోగ్యమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి
### - ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంఖుస్థాపన

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ. 1 కోటి 56 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి ఆదివారం ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..... పేద ప్రజల ఆరోగ్యమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర సిఎం కేసీఆర్ పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధిలో దేశంలోనే



ముందు ఉంచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, జడ్‌పిటిసి గంట రాములు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, రైతు సమితి జిల్లా డైరెక్టర్ బుచ్చిరెడ్డి, ఆకుల మహేందర్, ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి, సర్పంచులు సామ మణేమ్మ శంకర్, కర్క మల్లారెడ్డి, గుండేటి మధు యాదవ్, పల్లె ఓదెలు, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు నరేందర్, నాయకులు బండారి ఐలయ్య, పోతర్ల శ్రీనివాస్, సాతురి రవి, సాతురి రాజేశం, మద్దెల నర్సయ్య, శ్రీనివాస్, దొడ్డె శంకర్, డాక్టర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లిలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించిన సింగరేణి


కమాన్‌పూర్, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామం జూలపల్లిలో యాజమాన్యం ఆదివారం మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఆర్జీ 3 జిఎం టి.వెంకటేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రభావిత, పరిసర గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఖర్చుకు వెనుకాడబోదని అన్నారు. మెడికల్ క్యాంప్‌లో సర్జికల్, జనరల్, ఇఎన్‌టి, డెంటల్, కంటి, ఆర్థోకు సంబంధించిన వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్, ఓసిపి 1 ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాక్రిష్ణ, ఆర్జీ 3 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్, ఎస్ఓటూజిఎం డి.బైద్య, జి.రఘుపతి, ఎన్విరాన్‌మెంట్ అధికారి షఫీ, ఉప సర్పంచ్ సాయి కుమార్, ఎంపిటిసి శవ్వ శంకరయ్య, అబ్బిడి వినోద, అధికారులు, గ్రామస్థులున్నారు.

## వెంకట్రావ్ జన్మదిన వేడుకలు

రామగిరి, జనవరి08, ప్రభాతవార్త



టీబీజీకేఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ జన్మదిన వేడుకలను ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని ఆర్జీ3 ఏరియా ఓసిపి2 గని ఆవరణలో ఏరియా ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ జన్మదినం పురస్కరించుకొని కేకు కట్ చేసి పలువురికి స్వీట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట్రావ్ కార్మికుల సంక్షేమంకు నిరంతరంగా టీబీజీకేఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ చేస్తున్న వివిధ పోరాటాలను, సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులకు పర్శ బక్కయ్య, దేవశ్రీనివాస్, నాగేశ్వరరావు, వేముల రవిశంకర్, వెంకటేశ్వర్లు, సదానందం, తదితరులున్నారు.

## నేత్రదానం మహాదానం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



డిసెంబర్ 28న మండలంలోని జూలపల్లికి చెందిన ఇరుగురాల మల్లయ్య మృతి చెందగా, అతని కుటుంబ సభ్యులు మృతుని నేత్రాలను దానం చేశారు. ఈ మేరకు మంగళవారం జూలపల్లిలోని ఆయన ఇంటి వద్ద సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి నేత్ర, అవయవ దానాలపై అవగాహన కల్పించారు. ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ పాల్గొని మాట్లాడుతూ నేత్ర దానం మహాదానమని, మరణించి కూడా ఈ ప్రపంచంను చూసే అవకాశం నేత్రదానం వల్ల సాధ్యమవుతుందని అన్నారు. అదేవిధంగా కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, బొజ్జ నర్సింహాచారి, రాజమౌళి, రాంరెడ్డి, సాన రామక్రిష్ణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజేందర్‌లు అభినందించారు.

## బిజెపి అర్బన్ ఇంచార్జీగా రాజేంధర్ నియామకం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండలం భారతీయ జనతా పార్టీ ఇంచార్జీగా జున్ను రాజేంధర్ నియామకం అయ్యారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు ఒక ప్రకటనలో విడుదల చేశారు. గతంలో 1996 నుంచి ఏబివిపి కార్యకర్తగా మొదలై ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయి, ఆర్ఎస్ఎస్ అనుబంధ సంఘాలలో వివిధ శాఖలో బిజెపి పార్టీలో చురుకుగా బిజెపి పార్టీ బలోపేతం కోసం పనిచేయడంతో జగిత్యాల అర్బన్ మండల ఇంచార్జీగా నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్బంగా తన నియామకానికి కృషి చేసిన నిజామాబాద్ ఎంపి ధర్మపరి అర్వింద్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ,కరండ్ల మధు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి,బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలకమర్రి మధన్‌మోహన్, ఓబిసి జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్,జగిత్యాల పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్‌కుమార్,జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షుడు నలువాల తిరుపతి,మేడిపల్లి మండలం అధ్యక్షులు ముంజ శీనన్నలకు కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘం భవనంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. యూరాలజిస్టు వైద్యులు డాక్టర్ వివేక్, ఇఎన్‌టి వైద్యులు పానుగంటి అచ్యుత్‌లో సుమారు 200 మంది రోగులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. కొందరికి ఉచితంగా వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ధర్మపురి క్షేత్రంలో వైద్య సేవలు అందించడం తమ బాధ్యతతో పాటు సంతోషంగా భావిస్తున్నామని సదరు వైద్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇందారపు రామకృష్ణ, డిసి జక్కు రవీందర్, లయన్స్ క్లబ్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పూసల రవి పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు

### -- ఎస్ఐ మహేందర్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో కరెంగుల శ్రీనివాస్(36) తండ్రి మధునయ్య, కులం మాల, కొలనూర్ గ్రామం, ఓదెల మండలం అను అతను పూసల రవి (38)తండ్రి భూమయ్య, కులం రజక, కొమ్మలాపల్లి, నీరుకుల్ల గ్రామం, సుల్తానాబాద్ మండలం అను అతను కులం పేరుతో దూషించి చంపుతానని బెదిరించాడని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి 3(1)(ఆర్)(ఎస్),3(2)(విఏ) సెక్షన్ల కింద ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు పోత్కపల్లి ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## 49 మందికి కళ్యాణలక్ష్మి చెక్కుల మంజూరు

### -- ఎంపిపి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని పలు గ్రామాల్లోని 49 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరైనట్లు ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, తహశీల్దార్ దండిగా రాజయ్యలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బేతిగల్, బొంతుపల్లి, చల్లూరు, పోతిరెడ్డిపల్లి, ఎలాబాక, కొండపాక, రెడ్డిపల్లి, ఘన్ముకుల, కోర్కల్, వల్భాపూర్, మామిడాలపల్లి, వీణవంక గ్రామాల్లోని దరఖాస్తు దారులకు మంజూరైనట్లు తెలిపారు. ఆ చెక్కులను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## ముగ్గుల పోటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పట్టణంలోని రంగంపల్లి 10వ వార్డులో కౌన్సెలర్ గాదె మాధవి ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు రంగు రంగుల ముగ్గులు వేశారు. అనంతరం విజేతలుగా నిలిచిన వారికి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.

## సావిత్రి బాయి పూలే ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్న ఎమ్మెల్యే దాసరి అభిమానులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



సావిత్రి బాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకొని సేవా పురస్కార్ అవార్డులో భాగంగా కరీంనగర్ పట్టణంలోని ఫిల్మ్ భవన్‌లో జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ అవార్డు ప్రదానోత్సవం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందించిన వారికి, వివిధ కళా రంగాల్లో అర్హత కలిగిన వారికి జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ విఆర్ శ్రీనివాస్ రాజ్, ఫౌండేషన్ మహిళా అధ్యక్షురాలు కాచే క్రిష్ణవేణి, రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యుని చేతుల మీదుగా ఇండియన్ ఐకాన్ 2023 అవార్డును సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్, వెన్నం రవీందర్, మార్కు లక్ష్మణ్, తలారి సాగర్, కొండేటి రాజయ్య పటేల్, కొండపత్రి శ్రవణ్, కడమంచి శివ, పిట్టల రవి అవార్డులు అందుకున్నారు.

# ప్రారంభమైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 143హెచ్ ఐజెయు మహాసభలు

**- గోదావరిఖని నుంచి తరలివెళ్లిన యూనియన్ నాయకులు, జర్నలిస్టులు**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 143 హెచ్ ఐజెయు రాష్ట్ర, జాతీయ ద్వితీయ వార్షిక మహాసభలు హైదరాబాద్‌లోని పటాన్ చెరు జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ప్రారంభం అయ్యాయి. 8 నుంచి 10 వరకు జరిగే ఈ మహాసభలకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్ సభ్యులు, టియుడబ్ల్యూజె పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నాయిని మధునయ్య, జిల్లా నాయకులు సిరిమల్లె మధు, ముచ్చకుర్తి కుమార్, రాష్ట్ర నాయకులు విలాసాగరపు శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులు గంట రవి, వరుణ్, గోదావరి ఖని జర్నలిస్టులు మూడు వాహనాల్లో ఆదివారం ఉదయం తరలివెళ్లారు. హైదరాబాద్‌లో జరిగిన యూనియన్ మహాసభలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత, మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో జరిగిన సమావేశాల్లో 15 రాష్ట్రాలకు సంబంధించిన ఐజెయు ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశాలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10వేల మంది జిల్లా, యూనియన్ నాయకులు, వర్కింగ్ జర్నలిస్టులు, ప్రతినిధులు పాల్గొన్నారు. మొదటి రోజు సమావేశం విజయవంతంగా జరిగింది.




## సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*




సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం రాత్రి సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో జిఎం, సింగరేణి చీ లైజన్ ఆఫీసర్ కల్వల నారాయణ చేతుల మీదుగా అధ్యక్షులు డి.పంతులా నాయక్, రామగుండం ఏరియా ఉపాధ్యక్షులు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లైసన్ ఆఫీసర్ ఎస్‌టి డాక్టర్ కె.పద్మ, ఏజెంట్ బానోతు సైదులు, మెనేజర్ నెహ్రు తదితరులున్నారు.

## వీరస్వామిగౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజిగౌడ్**

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మండలంలో అన్నారం గ్రామానికి చెందిన రాచకొండ వీరస్వామిగౌడ్ తాటిచెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కాలుజారి పక్కనే ఉన్న బావిలో ఒడ్డున కింద పడడంతో వెన్నుముక విభాగం విరిగి తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్‌లోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వీరస్వామిగౌడ్‌ను ఆదివారం సర్వాయిపాపన్నమోకుదెబ్బ గౌడసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరస్వామిగౌడ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజిగౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల శారదగౌడ్, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, మానకొండూర్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ కోరారు.

## కన్నులపండువగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమేళనం

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన 1985వ సంవత్సర బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం అలుగునూర్‌లోని ఎన్‌వి కన్వెన్షన్ సమావేశ మందిరంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముందుగా ఆనాటి మిత్రులు అకాల మరణం పొందిన విద్యార్థులను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. 38సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు సంతోషంతో గత స్మృతులను గుర్తుకు చేసుకుంటూ కరచాలనం, ఆలింగనం చేసుకుని తమ ఆత్మీయ భావాలను పంచుకున్నారు. వారి వారి కుటుంబాల పిల్లల బాగోగులు అడిగి తెలుసుకుని పరిచయ కార్యక్రమాన్ని కొనసాగించారు. సుదీర్ఘకాలం తర్వాత కలిసిన మిత్రులందరు పాటలు పాడుతూ నృత్యం చేశారు. ఆనందంతో ఆత్మీయతలను పంచుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రగాయాలు

*మానకొండూర్, ప్రభాతవార్త :*



కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారి సదాశివపల్లి రేవతి రైస్ మిల్ సమీపంలో ఆది వారం రాత్రి ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ కొన్న సంఘటనలో అల్గు నూర్‌కు చెందిన చిల్ల శేఖర్ అనే యువకుడికి తీవ్ర గాయాలు అయినట్లు మాన కొండూర్ సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

## పడకల్ సర్పంచ్‌కు ఇండియన్ ఐకాన్ అవార్డు

*వెల్గటూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పడకల్ గ్రామ సర్పంచ్ కంది లావణ్య-విష్ణు ఇండియన్ ఐకాన్-2023 అవార్డు ఆదివారం అందుకున్నారు. ఈ మేరకు కరీంనగర్‌లోని ఫిలీం భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన జిసిఎస్ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ విఆర్ శ్రీనివాస్‌రాజు సర్పంచ్ దంపతులను శాలువాతో సత్కరించి అవార్డు అందజేశారు. 192వ సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాల్లో అభివృద్ధి పరచడమే కాకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతంగా పూర్తి స్థాయిలో అమలు చేయడం వలన జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు పొందిన సందర్భంగా ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య-విష్ణు జిసిఎస్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పోరేషన్ సభ్యుడు ఒరుగంటి ఆనంద్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మండల విద్యాధికారి బత్తుల భూమయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

**మాస్టర్ ప్లాన్ సూచనలిస్తే పరిగణలోకి తీసుకుంటాం.**

**ప్రతి ఒక్కరూ పట్టణ అభివృద్ధికి సహకరించాలి**

**మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



అభివృద్ధి, సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా మన్నారు. ప్రతిపక్షాలు ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నాయ కులు అవసరమైతే నిర్మాణాత్మక సలహాలు సూచనలు ఇస్తే బాగుంటుందని ఒక్కరోజు రాజకీయ పబ్బం కోసం వ్యాఖ్యలు చేస్తే ఊరు కునేది లేదని హెచ్చరించారు. ప్రతిపక్షాలు మాత్రం పసలేని విమర్శలు చేస్తూ ప్రభుత్వంపై బురద జల్లుతుందని విమర్శించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణలో దేశంలో ఎక్కడలేని విధంగా సుపరిపాలన సాగుతుందని పేర్కొన్నారు. జగిత్యాలలో కొత్త మాస్టర్ ప్లాన్ కోసం అభివృద్ధి కోసం ప్రతిపక్షాలు విలువైన సూచనలు చేస్తే తీసుకుంటామన్నారు. అంతేకాని అర్థంలేని విమర్శలేని చేస్తే సహించ మన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని చైర్‌పర్సన్ పిలుపు నిచ్చారు. గ్రామ పంచాయతీ తీర్మానం మేరకే మాస్టర్ ప్లాన్‌లో హస్నాబాద్, తిమ్మాపూర్, తిప్పన్న పేట్ గ్రామ పంచాయతీ తీర్మానంతో అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని ప్రతిపక్షాల నాయకులు అనవసరంగా ప్రెస్‌మీట్‌లు పెట్టి ప్రజ లను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే మోతె గ్రామ పంచాయతీ రహదారి పరిధిలో పబ్లిక్ సెమీ పబ్లిక్ జోన్‌గా ఏర్పడింది. టౌన్ ప్లానింగ్, డిటిసిపి అధికారులతో మాట్లాడి మార్పు చేస్తున్నారు. పట్టణంలో మాస్టర్ ప్లాన్‌లో ఏదైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాల యంలో సంప్రదించి సందేహాలను తొలగించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్‌లు శ్రీలత రామ్మో హన్‌రావు, పద్మ సింగారావు, ముస్కు నారాయణ రెడ్డి, కప్పల శ్రీకాంత్, క్యాదాసు నవీన్, బోడ్ల జగదీష్, పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు వోల్లెం మల్లేషం, నాయకులు తిరుమలయ్య, కొలగాని సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు అన్ని రంగాల్లో రాణించాలి

**మున్నూరుకాపులు ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలి**
**కళ్యాణ మండపానికి నా సహకారం అందిస్తా**
**జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**



*జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త) :*

మున్నూరుకాపులు అన్ని రంగాల్లో రాణించాలని జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు. మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దీటి అంజయ్య పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం భాగ్యరాజ్ ఫంక్షన్‌హాల్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ హాజరై కులబాంధవులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్నూరుకాపులు అన్ని రంగాల్లో రాణించాలని, మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం రాబోయే రోజుల్లో సేవ కార్యక్రమాలు కూడా చేయాలని కోరారు. మున్నూరు కాపులంత ఐక్యమత్యంగా ముందుకు వెళ్లి కళ్యాణ మండపం ఈ సంవత్సరంలో పూర్తి చేయడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు దీటి అంజయ్య, బందారి రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జంగిలి రవి, కౌన్సి లర్లు బండారి నరేందర్, తిట మల్లికార్జున్, పిట్ట ధర్మరాజు, కూతురు శేఖర్, వోడ్నాల రాజశేఖర్, కిలగడ్డ గంగన్న, భారతపు లింగారెడ్డి, కొక్కు గంగాధర్, ములాసపు రాజన్న, నీరటి గంగారెడ్డి, కొక్కు రవి, అంగలి రాజన్న, ఆకుల నాగరాజు, రాచకొండ శ్రీనివాస్, తీగల సూర్య, జున్ను రాజేందర్, పుప్పాల ఉమాపతి, తిరంధాస్ శంకర్, జంగిలి మల్లి ఖార్జున్, సాగర్, కొత్త నరేష్, పిట్ట పెద్ద రాజన్న, నర్సింగాపూర్ మహేష్, చేపల గంగన్న, జొన్నల గంగన్న, కొడారి రాజేందర్, మేళ్ల గంగ రాజం, శీలం తిరుపతి, శీలం సురేందర్, సిద్దం ధశరథం, బూసి రమేష్, కె.ఉదయ్‌కుమార్, శంకర్ వోడ్నాల రవీందర్, పుప్పాల రాజేందర్, జంగిలి మహేష్, భారతపు రాజేందర్, తిరుపురం రాంచందర్, తిరుపురం సాయికృష్ణ, గుండి నాగరాజు, కొలగాని అంజన్న, మల్లికార్జున్, కొలగాని మహేందర్, గాదె అశోక్, వంగల రమేష్, సిపతి శ్రీనివాస్, ముద్దం దేవయ్య, తేలు గోపాల్, మాసం రమేష్, తదితర మున్నూరుకాపు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనలో కీలకంగా పని చేస్తున్న టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ - ఘనంగా టిబిజికెఎస్ అధ్యక్షుడు బి.వెంకట్రావ్ జన్మదిన వేడుకలు**



*గోదావరిఖని, (ప్రభాతవార్త)*

సింగరేణి కార్మికుల హక్కుల సాధనలో కీలకంగా పని చేస్తున్న నాయకులు టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరి ఖనిలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏరియా ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ హాజరై కేక్ కట్ చేసి పంచారు. అన ంతరం నాయకులు గజమాల, శాలువాలతో ఘనంగా ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. అలాగే జిఎం కమిటీ సభ్యులు మంద రమేష్ ఆధ్వర్యంలో సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కేక్ కట్ చేసి ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఏరియాల ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, గౌతం శంకరయ్య, నాయ కులు నూనె కొమురయ్య కనకం శ్యాంసన్, ఎల్.వెంకటేష్, దేవ వెంకటేశం, యాదవ రెడ్డి, పుట్ట రమేష్, దూట శేషగిరి, జనగామ శ్రీనివాస్ గౌడ్, శంకర్, రాజేశం, మల్లారెడ్డి తదితరులున్నారు. అదేవిధంగా ఆర్జీ 2 జిఎం కమిటీ సభ్యులు రావుల బాణాకర్, సెంట్రల్ కమిటీ సభ్యులు పైడిపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సప్తగిరి కాలనీలోని బాలిక వసతి గృహంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, విద్యార్థి నీలకు పండ్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, దేవ వెంకటేశం, ఎల్. వెంకటేష్, ఎండి.అక్రం, మంద రమేష్, బి.శంకర్ నాయక్ తదితరులున్నారు.

# ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్న ప్రభుత్వం

**-- ప్రశ్నించే గొంతులను జైల్లో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న ప్రభుత్వాలు**
**-- జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి**




*ఓదెల, (ప్రభాత వార్త):*

ఓదెల మండల కేంద్రంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ..... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందడం లేదని, ఆనాడు దేశ స్వాతంత్ర్యం వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. స్వతంత్ర్యం వచ్చిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొంది ంచారు. రాజ్యాంగంలో కూడా సామాజిక ఆర్థిక స్థితిగతులు పరిశీలించి ఆయన అప్పుడే తెలుసుకో వడం జరిగిందని, ఎస్సీ,ఎస్టీ, మధ్య తరగతి వర్గాలు, రెడ్డిలు, ఇతరులు అందరూ ఉన్నారు ఇది ఈ దేశంలో కులాల నిచ్చెన, మెట్లు ప్రపంచంలో ఏ దేశంలో లేదని, సెక్యులరిజం కూడా రాశారు. పౌర హక్కులు కూడా కల్పిం చారు. దేశంలో అందరూ కూడా సమానమే అని రాజ్యాంగంలో పొందించారని, హక్కుల కోసం ప్రతి ఒక్కరు నిలదీయాలి లేకపోతే ప్రజా స్వామ్యమే కూడా అవుతుందని, 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రశ్నించే గొంతుకులనే నొక్కేస్తున్నారని అన్నారు. 36 లక్షల కోట్లు ఆస్తులున్నా ఎల్ఐసిని కూడా అమ్మేసారని, బిఎస్ఎన్ఎల్, ఉక్కు ఫ్యాక్టరీలు, విమానాశ్ర యాలు, రైల్వే ఆస్తులు ప్రైవేటీకరణకు చేశారని, సకల ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను అమ్మేస్తున్నారని, కరోనా తర్వాత చూస్తే నిరుద్యోగ సమస్య పెనుభూతంగా తయారైందని, ఉపాధి కూడా కోల్పోయారని, దీనిపై ప్రజా సమస్యలపై మాట్లాడం కోసం అందరూ సమాహితం కావాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేని శంకర్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి కోడం స్వామి, మండల సహాయ కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, రంగు శంకర్ గౌడ్, గ్రామ శాఖ కార్యదర్శి సూత్రాల స్వామి, సమ్మెట నాగేందర్, తాళ్ళపల్లి రాజు, తుమ్మల సదయ్య, సిపిఐ నాయకులు గడ్డం కుమార్, కుక్క అనిల్, గజ్జల రాజ్‌కుమార్, పల్లె వెంకటేష్, మల్లయ్య, రాజయ్య, కొమురయ్య, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది సేవలు అమూల్యమైనవి

*ధర్మపురి, (ప్రభాతవార్త) :*



క్లిష్ట పరిస్థితుల్లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది అందించే సేవలు చాలా అమూల్యమైనవని జగిత్యాల డిఎస్పీ ఆర్.ప్రకాష్ అన్నారు. ఆర్ఎఫ్ బెటాలియన్ ఫోర్స్ ధర్మపురికి చేరుకున్న సందర్భంగా ధర్మపురి మండల కేంద్రంలో ఇట్టి ఫోర్స్ చే కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ పోలీసింగ్ మాబ్ కంట్రోల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎస్పీ ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో ఎప్పుడైనా ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకోవడం లేదా ఏదైనా మతపరమైన అల్లర్లు జరిగినప్పుడు సంఘ విద్రోహ చర్యలు చోటుచేసుకున్నప్పుడు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది తమ సేవలు అందించడం జరుగుతుందని, వారి సేవలు చాలా కీలకమని పేర్కొన్నారు. సున్నితమైన పరిస్థితుల్లో అత్యవసరమైన సందర్భాల్లో ఆర్ఎఎఫ్ సిబ్బంది తమ ప్రాణాలకు తెగించి సేవలు అందిస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల్లో కవాతు నిర్వహిస్తూ ఆర్ఎఎఫ్ సిబ్బంది సేవలను పరిచయం చేయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే స్థానిక సిఐ కోటేశ్వర్ మాట్లాడుతూ యువతీ యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, నేరానికి పాల్పడితే శిక్షలు తప్పవని, చర్యలు తీసుకోవడం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అసిస్టెంట్ కమాండెంట్ రాహుల్ జాడే, స్థానిక డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, ఎంపీపీ చిట్టిబాబు, పలువురు సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*తిమ్మాపూర్, (ప్రభాత వార్త):*



మానకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యను అభ్యసించిన 1985వ సంవత్సర బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం అలుగునూర్ లోని ఎన్‌వి కన్వెన్షన్ సమావేశ మందిరంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత తమతో చదువుకుని ఆకాల మరణం పొందిన విద్యార్థులను స్మరించుకుని రెండు నిమిషముల మౌనం పాటించారు. 38 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థిని, విద్యార్థులు సంతోషంతో గత స్మృతులను గుర్తుకు చేసుకుంటూ కరచాలనం, ఆలింగనం చేసుకుని తమ ఆత్మీయ భావాలను పంచుకున్నారు. వృత్తిరీత్యా ఎవరెవరూ ఎక్కడ ఉంటున్నారు, ఏమి చేస్తున్నారు, వారి వారి కుటుంబాల పిల్లల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వారి వారి కుటుంబాల పిల్లల బాగోగులు అడిగి తెలుసుకుని పరిచయ కార్యక్రమాన్ని కొనసాగించారు. సుదీర్ఘకాలం తర్వాత కలిసిన మిత్రులందరూ పాటలు పాడుతూ, నృత్యం చేశారు. ఆనందంతో ఆత్మీయతను పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు.

## హుజురాబాద్ నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం ఇంచార్జీగా ఇంగిలే రామారావు

*జమ్మికుంట, (ప్రభాత వార్త):*

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం బిసి సంక్షేమ సంఘం ఇంచార్జీగా ఇంగిలే రామారావు ని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బిసిలకు రాజ్యాధికారం రావాలని, బిసి సంక్షేమ సంఘం లక్ష్యమని అందుకు బిసిలందరూ ఒక్కటై రాజ్యాధికారి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గాదె గుణసాగర్, శివ కిరణ్, పరమేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలాల అధ్యక్షుల నియామకాలకు శ్రీకారం

## 20లోపు జిల్లా కమిటీల ఎంపికకు కాంగ్రెస్ అధిష్టానం చర్యలు

రామగిరి, జనవరి08, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కొన్ని జిల్లాల్లోని పాత కమిటీలను టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి రద్దు చేసిన విషయం తెలిసిందే ఈక్రమంలో కొన్ని జిల్లాలకు నూతన అధ్యక్షులను ఆయన ప్రకటించారు. అయితే తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని ఒకటి రెండు మండలాల్లో ఏళ్ళుగా ఒక్కరే కొనసాగుతున్నారని దీంతో పార్టీలో పని చేస్తున్న పలువురు తమకు గుర్తింపు ఎప్పుడో అని కళ్ళకు కాయలు కాసేలా ఎదురుచూస్తూనే ఏళ్ళుగా పార్టీ ఆదేశాలతో పనిచేస్తున్నారు. తదితర నాయకుల విన్నపాలతో గత కొన్నిరోజుల (నూతన అధ్యక్షుల నియమకం తర్వాత) పాత కమిటీల రద్దు చేసి నూతన జిల్లా, మండలాల కమిటీలను ఏర్పాటు చేయాలని అధిష్టానం ఓ సమావేశంలో నిర్ణయంను తీసుకుంది. కానీ ఈనిర్ణయం ముందుకు వెళ్లలేదు కదా. అధిష్టానం తీసుకున్న నిర్ణయాల లేఖ మండలాల అధ్యక్షులకు చేరకపోవడంతో పాటు నూతన కమిటి ఏర్పాటులో వేంగంగా చర్యలు తీసుకోలేదని కార్యకర్తల్లోంచి వినికిడి. దీంతో ఈక్రమంలో దీనిని గత ఐదురోజుల క్రితం "వార్త దినపత్రిక"లో "జిల్లా అధ్యక్షులు సరే" "మండలాల అధ్యక్షుల నియామకాలెప్పుడూ.?"



"ఏళ్ళుగా అధ్యక్షులుగా ఒక్కరికే పట్టమేంటి.?" అని ప్రముఖంగా ప్రచురించింది. అయితే తదితర పరిణామాల క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా కొన్ని జిల్లాల్లో అధ్యక్షులుగా ప్రకటించిన పలు జిల్లాల్లో నూతన జిల్లా కమిటీతో పాటు ఆ జిల్లాల్లోని నూతన మండలాల కమిటీల ఏర్పాటుకు అదిష్టానం శ్రీకారం చుట్టింది. ఈనూతన జిల్లా, మండలాల కమిటీల ఏర్పాటులో భాగంగా ప్రత్యేక శ్రద్దను తీసుకొని మండలాల్లో కార్యకర్తలతో, నాయకులతో సమా వేశాలను ఏర్పాటుచేసి అందరి ఏకాభి ప్రాయంతో పార్టీ అభివృద్ధికి అకింత భావంతో ప్రజల సమస్యలపై పోరాడుతున్న నాయకులను గుర్తించి నూతన జిల్లా, మండలాల కమిటీని ఎంపికచేసి రాష్ట్ర అధ్యక్షుల ఆమోదంకు పంపించడం ముఖ్యనాయకులు చర్యలు తీసుకుంటున్నారు. పెద్దపల్లి జిల్లాలోని ఆయా మండలాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలుస్తోంది. మండలాల అధ్యక్షుల నియామ కాలకు శ్రీకారంతో పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండంలోని కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తల్లోంచి మొదలుకొని వివిధ స్థాయి నాయకుల వరకు ఆనందం వ్యక్తంమైతుంది. గత 5ఏళ్ళుగా రామగిరి మండల అధ్యక్షుల, కమిటీని మార్పు చేయలేదని, దీంతో వివిధ ఆరోపణలు సైతం నిరుద్యోగుల నుంచి ప్రస్తుత రామగిరి మండల అధ్యక్షులపై వెలువడుతున్నాయి. దీంతో ఈక్రమంలోనైనా రామగిరి మండంలో నూతన కమిటీ కొలువు తీరాలని పలువురు కార్యకర్తలు, నాయకులు ఆకాంక్షిస్తున్నారు. అదే విధంగా రామగిరి మండలంలో ఏళ్ళుగా ఒక్కరినే అధ్యక్షులుగా




కొనసాగించడం పట్ల పలువురు కార్యకర్తల్లోంచి, వివిధ స్థాయిల్లోని నాయకుల వరకు వ్యతిరేకత వెలువడుతుంది. అదే విధంగా ఏదిఏమైనా ఇప్పటికైనా గతంలో మాదిరిగానే (ఏఐసీసీ కార్యదర్శి) మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబే మంథని నియోకవర్గంలోని రామగిరి మండల నూతన కమిటిని నియమకం త్వరలో పూర్తి చేయాలని క్యార్యకర్తల్లోంచి తీవ్రస్థాయిలో వినిపిస్తోంది. అదేవిధంగా నూతన కమిటీల్లో పార్టీ కొరకు నిరంతరంగా పని చేస్తున్న నూతన యువ, సీనియర్ నాయకులకు అవకాశంను కల్పించాలని పలువురి కోరుతున్నారు.

## బిజెపిని ఆర్ఎస్ఎస్ పెంచి పోషిస్తుంది

### - ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు సిద్దంగా ఉండాలి

### - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిజెపిని ఆర్ఎస్ఎస్ పెంచి పోషిస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. సిపిఐ పెద్దపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పెరక సతీష్ అధ్యక్షతన స్థానిక ఎన్ఎస్‌గార్డెన్‌లో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా చాడ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎక్కడికక్కడ ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగ, రైతు, ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తోందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో మతతత్వ శక్తులు పేట్రేగిపోతున్నాయని, దీనికి వెనుక ఆర్ఎస్ఎస్ కుట్ర దాగి ఉందని, దీన్ని ప్రజలు గమనించాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి పౌరుడు పోరాటాలకు సిద్దంగా కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కలవేన శంకర్, తాండ్ర సదానందం, మణికంఠ రెడ్డి, బాలసాని లెనిన్, చంద్రగిరి ఉదయ్, ఆరెపల్లి మానస్, కోడెం స్వామి, బండారు సదానందం, పోతుల రమేష్, శ్రీకాంత్, స్టాలిన్, రాకేష్, సాయి తదితరులున్నారు.

## మున్నూరుకాపు యూత్ కమిటి ఎన్నిక

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన బిసి సంఘం మండల అధ్యక్షులు ఆకుల సురేష్ ఆద్వర్యంలో కొలిమికుంట మున్నూరుకాపు యూత్ కమిటిని ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షులుగా మల్యాల



మధు, ఉపాధ్యాక్షులు సత్తు వేణు, తోట రాకేష్, ప్రధాన కార్యదర్శిగా మల్యాల నాగేష్, కోశాధికారి సత్తు సంజీవ్‌గా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి తోట కోటేష్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, వార్డు మెంబర్ సత్తు తిరుపతి, సత్తు పర్శరాములు, మున్నూరుకాపు అధ్యక్షులు తోట రాజయ్య, గ్రామ అధ్యక్షులు మల్యాల మహేందర్, మాజీ సర్పంచ్ చొక్కల్ల కనకయ్య, తోట ప్రభాకర్ రెడ్డి, చొక్కల్ల తిరుపతి, నెర్మెట్ల మల్లేశం, అభినందనాలు తెలిపారు.

## బీసిలకు ఒక న్యాయం... అగ్రవర్ణాలకు ఒక న్యాయమా...?

### - రాజ్యాంగాన్ని రక్షించే పార్టీ బిఎస్పీ

### - బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హుజూరాబాద్, ప్రభాతవార్త :



మతాలపై, దేవతలపై బీసిలు విమర్శిస్తే ఒక న్యాయం... అగ్రవర్ణాలకు ఒక న్యాయమా అని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా బిఎస్పీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బిఎస్పీ పార్టీ రాజ్యాంగాన్ని గౌరవించే, రక్షించే పార్టీ, రాజ్యాం ప్రకారం నడుచుకుంటుందని అన్నారు. ఆర్టికల్ 25 ప్రకారం అన్ని మతాలకు స్వేచ్ఛనిచ్చిందని, అన్ని మతాల విశ్వాసాలను గౌరవించాలని తెలుపుతుందని అన్నారు. ఒక మతాన్ని ఇంకో మతానికి సంబంధించిన వ్యక్తులు, నాస్తికులతో సహా అందరూ ఇతరుల మత విశ్వాసాలను అగౌరవ పరచడం హేళన చేయడం తప్పు అని అన్నారు. ఇతరుల మత విశ్వాసాలను, మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యానించడం తప్పని అన్నారు. బైరి నరేష్ చేసిన వ్యాఖ్యలను చర్యలను బిఎస్పీ ఖండిస్తుందని ఆయన అన్నారు. ఇతరుల మనోభావాలను హేళన చేసిన బైరి నరేష్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమ్మక్క, సారలమ్మ వనదేవతలపై హేళన చేసిన చిన్న జీయర్ స్వామిపై, గరికపాటి, రాంగోపాల్‌వర్మలపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బీసి వర్గానికి చెందిన బైరి నరేష్‌కు ఒక న్యాయం, చిన్న జీయర్ స్వామి, గరికపాటి, రాంగోపాల్‌వర్మలకు ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

తనస్పూర్, ప్రభాతవార్త:



రెడ్డి కులస్తులు సంఘటితంగా ఉంటూ అభివృద్ధి దిశలో పయనించాలని ముఖ్య అతిథి టీబీజికేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అన్నారు. నస్పూర్ మండల రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను నస్పూర్‌లోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో ఆదివారం రాజిరెడ్డితో పాటు టీబీజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురెందర్ రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షుడు మంద మల్లారెడ్డి, కేంద్ర చర్చల ప్రతినిధి ఏనుగు రవీందర్ రెడ్డి, బిజెపి నాయకుడు ముల్కల మల్లారెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు ఊరగొండ మధుసూదన్ రెడ్డి, టీఎస్ఎన్పీడీసీఎల్ యూనియన్ అధ్యక్షుడు బొమ్మ సత్తిరెడ్డి, మంచిర్యాల కౌన్సిలర్ హనుమంత రెడ్డి, సత్యపాల్ రెడ్డి, గొట్టం తిరుపతి రెడ్డి, అన్నాండ్ల వెంకట్ రెడ్డి, కేతిరి అమర్‌నాద్ రెడ్డి, దూదిపాల విజయ్‌పాల్ రెడ్డి, ఆవిష్కరించారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి చెందాలంటె ఒకరికి ఒకరుగా ఉంటూ ఏ స్థాయిలో ఉన్న సహకరించుకోవలని సూచించారు. నస్పూర్ మండల సంఘం ఇతర మండలాలకు ఆదర్శంగా ఉండేలా ముందుకు సాగాలనానరు. ఆ తదుపరి కొత్తగా ఎన్నికైన కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షడిగా అన్నాండ్ల వెంకట రెడ్డి, అధ్యక్షునిగా గొట్టం తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోతె రాఘవ రెడ్డి, ఉపాధ్యక్షులుగా దూదిపాల విజయ్ పాల్ రెడ్డి, కేడిక ప్రకాష్ రెడ్డి, కొమ్మిడి మల్లారెడ్డి, కోశాధికారిగా సంతపురి తిరుపతి రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా పుష్ప రెడ్డి, బాపు రెడ్డి, మోరపల్లి అశోక్ రెడ్డి, మూల విష్ణు రెడ్డి, కార్యానిర్వహణ కార్యదర్శులుగా పాకాల మహిపాల్ రెడ్డి, చురుకు చంద్రశేఖర్ రెడ్డి, సలహాదారులుగా ఆళ్ల లచ్చిరెడ్డి, మోరపల్లి రామచంద్రరెడ్డి, ఆళ్ల రాజేందర్ రెడ్డి, ప్రెస్ అండ్ మీడియా బాధ్యులుగా కేశిరెడ్డి నారాయణ రెడ్డి, ఆరె బుచ్చి రెడ్డి ఎన్నికయ్యారు

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నస్పూర్, ప్రభాతవార్త:

నస్పూర్ మున్సిపాలిటి పరిధిలోని 24 వార్డులోని వివిధ పార్టీలకు



చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కౌశిక్, రాజ్, కుమార్, స్వామి, రాజారాం, కిష్టయ్య సుమారు 100 మంది భరత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండారి సుధాకర్, ఫ్లోర్ లీడర్ సుర్మిళ్ళ వేణు ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల ఐబి గెస్ట్ హౌస్‌లో ఏఐసిసి సభ్యుడు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు, కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు సురేఖ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో సుపరిపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కు లు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే అధికారం

**- సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు ప్రజల అండ... - సెస్ చైర్మన్ చిక్కాల రామారావు - తంగళపల్లిలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

తంగళపల్లి, ప్రభాతవార్త : ఏడాదిలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే విజయం అని, సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు ప్రజలు అండగా ఉన్నారని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. ఈ మేరకు ఆదివారం తంగళపల్లి మండల కేంద్రంలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. చైర్మన్‌గా ఎన్నికైన తర్వాత తొలిసారిగా ఆలయాన్ని దర్శించినట్లు ఆయన పేర్కొన్నారు. అమ్మవారి ఆశీర్వాదం, బిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలతో భారీ మెజారిటీతో విజయం సాధించినట్లు పేర్కొన్నారు. మంత్రి కేటిఆర్ ఆశీర్వాదంతో మరోసారి చైర్మన్‌గా ఎన్నికయ్యానని వెల్లడించారు. మంత్రి కేటిఆర్ సహకారంతో తంగళపల్లి గ్రామంలోని సమస్యలతో పాటు విద్యుత్ సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు రామారావుకు గౌడ సంఘం నాయకులు సన్మానం చేశారు.



ఆయన వెంట ఎంపీపీ పడగల మానస, వైస్ ఎంపీపీ అంజయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఎంపిటిసి కోడి అంతయ్య, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరు తిరుపతి, ప్యాక్స్ డైరెక్టర్లు మిరాల భాస్కర్ యాదవ్, బండి దేవేందర్ యాదవ్, పడిగెల రాజు, గౌడ సంఘం అధ్యక్షుడు బండి సత్తయ్య, కందుకూరి రామాగౌడ్, విశ్వనాథుల రమేష్, మాజీ సర్పంచ్ కోడం సంధ్యారాణి, బండి జగన్, నూలుగొండ శ్రీనివాస్, నేరెళ్ల అనిల్‌గౌడ్, అరవిందు, మల్లికార్జున్, కనకరాజు, ఎండీ హమీద్, క్యారం జగత్, మీరాల శ్రీనివాస్, అంకారపు మహేష్, బత్తిని మల్లేశంగౌడ్, బండి లక్ష్మణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెలు మృతి

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామం సోల్ల మల్లయ్యకు చెందిన సుమారు 20 గొర్రెలు ఆదివారం ఉదయం తెల్లవారుజామున కుక్కల దాడిలో మృతిచెందాయి. దాదాపు 1 లక్ష 50 వేల నష్టం వాటిల్లినట్లు గొర్రెల రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న జిల్లా యాద సంఘం అధ్యక్షులు మిరాల భాస్కర్ యాదవ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఆసరి బాలరాజు యాదవ్, స్థానిక ఎంపిటిసి చెన్నమనేని వెంకట్రావులు సోల్ల మల్లయ్యను పరామర్శించి అధైర్యపడవద్దని, అండగా ఉంటామన్నారు. తక్షణ సహాయం కింద మిరాల భాస్కర్ యాదవ్ సొల్ల మల్లయ్యకు రూ.5 వేలు ఆర్థికసాయంగా అందించారు. మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం అందించే గొర్రెల పంపిణీ పథకం ద్వారా తర్వాత విడతలో గొర్రెల యూనిట్‌ను వచ్చే విధంగా తమవంతు ప్రయత్నం చేస్తామని సొల్ల మల్లయ్యకు హామీ ఇచ్చారు.



మల్లయ్యను పరామర్శించిన వారిలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, తదితరులు ఉన్నారు.

# మర్రిగడ్డ రెడ్డి యూత్ కార్యవర్గం ఏర్పాటు



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మర్రిగడ్డ రెడ్డి యూత్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెడ్డి యూత్ అధ్యక్షులుగా సంతపూరి బాలకృష్ణరెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నాయిని జలంధం రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏరెడ్డి యశ్వంత్‌రెడ్డి, కోశాధికారిగా రాం రెడ్డి, అమరేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బాలకృష్ణరెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం బలోపేతానికి తనవంతు కృషిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డిని సభ్యులు సన్మానించారు.

# ఉరివేసుకుని విద్యార్థి ఆత్మహత్య

**రఘునాథపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :** మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికిచెందిన బైరగోని నజీర్ గౌడ్(21) అనే బీటెక్ విద్యార్థి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికిచెందిన బైరగోని సత్య నారాయణగౌడ్-పద్మ దంపతుల చిన్నకుమారుడు నజీర్‌గౌడ్ జనగామ జిల్లా యశ్వంతాపురం గ్రామంలోగల క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లి ఇంటికి వచ్చేసరికి ఇంట్లో ఎవరు లేని సమయంలో నజీర్‌గౌడ్ ఉరివేసుకుని మృతిచెందాడు. ఆత్మ హత్యకు గల కారణాలు తెలియ రాలేదు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరి స్తున్నా రు. కేసు దర్యా ప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయనిధితో పేద ప్రజలకు మేలు




**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల, రామన్నపల్లె, మండేపల్లి గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధితో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లు కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మాట్ల మధు, ఆత్మకూరి రంగయ్య, గణప శివజ్యోతి, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, ఉపసర్పంచ్ నర్ర సతీష్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కోమటి రాజిరెడ్డి, మండల కోఆప్షన్ తాజ్, మైనార్టి మండల అధ్యక్షుడు రషీద్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నక్క రవి, కడారి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సంజీవ్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- 30 సంవత్సరాల ముచ్చటైన కలయిక**




**తంగళపల్లి, ప్రభాతవార్త :** 1992లో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత తంగళపల్లి ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం చేసుకున్నారు. గత స్మృతులను నెమరువేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు తూడి వెంకట్‌రావు, కిషన్‌రావు, సత్యనారాయణలను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు 75 మంది విద్యార్థులు కలుసుకుని ఆనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి విద్యార్థులు పయ్యావుల శ్రీనివాస్, పెద్ది శంకర్, బాలకిషన్, భూపాల్ రెడ్డి, సంతోష్, విజేందర్‌రెడ్డి, జయ ప్రకాష్‌రెడ్డి, శ్రీధర్, రాం నారాయణ, మల్లేష్‌బాబు, శ్రీనివాస్, రేవతి, కవిత, కనకవ్వ పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలకు శుద్ధ జల కేంద్రం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలకు మంత్రి కేటిఆర్ శుద్ధ జల యంత్రాన్ని అందజేశారు. పాఠశాలలో విద్యార్థినీలకు స్వచ్ఛ మైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో మంత్రి తారకరామారావు ఆదేశాలతో కలెక్టర్ అనురాగ్ జయంతి కేజీబీవీ పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందజేశారు. దీంతో పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్య తీరనుంది. పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందజేయడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు మంత్రి కేటిఆర్, జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# చందుపట్ల శరత్ రెడ్డి భూకబ్జాలను అరికట్టండి

**ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**

**హసన్‌పర్తి ప్రభాతవార్త జనవరి 08:** మండలంలో భూకబ్జాలకు పాల్పడుతున్న చందుపట్ల శరత్ రెడ్డి ఆగడాలను అరికట్టాని తెలంగాణ ధళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, తెలంగాణ ధళిత హక్కుల పోరాట సమితి నాయకులు సంఫీ ఏలెందర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో కబ్జాకు గరైన భూబాదితులను సంధర్శించి అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని భీవారం శివారులోని సర్వేనంబర్ 72ఎ, 74ఎ, 74బి, లో ఇంద్రాక్షి బసవయ్యకు ఎకరం ఇరువై గుంటల భూమి ఉందని దీనిక వారసుడైన ఇంద్రక్ష రమేశ్ ఎలాంటి వక్రయాలు చేయక పోయినా చందుపట్ల శరత్ రెడ్డి తన పలుకుబడితో నాన్‌లేఅవుట్ చేసి రిజిస్ట్రేన్ చేయించుకున్నాడని అన్నారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న చందుపట్ల శరత్ రెడ్డిపై విచారణ జరిపి చట్టపరమైన కేసులు నమోదు చేపి బాదితునిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాకూబ్, నరేష్,



రాజు, చారి, భూబాదితులు పాల్గొన్నారు.

# కార్మిక శిక్షణ తరగతులకు కదలి రావాలి

**రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్**

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 08:** బి.ఎన్.ఆర్.కె.ఎస్ కార్మిక సంఘం రాష్ట్ర జిల్లా నాయకులకు సంఘ రాష్ట్ర వ్యవస్తాపకులు రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న ఆద్వర్యంలో ఎల్.బి మిని ఫంక్షన్ హాల్ జనగాం జిల్లా రఘునాథ్ పల్లిలో రెండు రోజుల శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర కార్యదర్శి వరంగల్ జిల్లా ఇంచార్జి వేముల కొండ సంపత్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు కలిగిన కార్మిక నాయకుల ద్వార సంఘాలు ఎలా నిలబడుతాయో కార్మిక ఐక్యత ద్వారా కార్మికులకు ప్రభుత్వాల నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు పొందుతారో కార్మిక కుటుండాల బాధలు ఎలా వముక్తి పొందుతారో అవగామన కల్పించడం జరుగుతుందని అన్నారు. కార్మిక సంఘాల



నాయకులపై నాయకత్వాలపై అపార నమ్మకం, అనుభవం కలిగిన వ్యక్తి కామల్ల అయిలన్ననే అని అన్నారు. ఆయనతోనే బి.ఎన్.ఆర్.కె.ఎస్ సంఘం బలోపేతానికి ఆయన కృషి ఎంతో అని, కార్మిక లక్షణాలపై దశ దిశ నిర్ధేశం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి కార్మికులు అదిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అంబేడ్కర్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా అంబాల ఆనంద్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 08:** తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా అంబాల ఆనంద్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు లాలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఉఫాద్యాక్షుడు వేముగంటి దయాకర్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు తూముల సదానందంల ఆద్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో అంబాల ఆనందన మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతను పరిపూర్ణంగా నిర్వహిస్తానని, అంబేడ్కర్ ఆలోచన విదానాలను ప్రజల్లోకి తీసుకెల్తానని, సంఘాన్ని భలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యమ్రంలో జిల్లా ఉపాద్యాక్షులు అంబాల కుమార్, మండల అధ్యక్షులు మేకల చేరాలు, భీమదేవర పల్లి మండల అధ్యక్షుడు తాళ్లపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి నూతన కమిటీలు ఏర్పాటు

**భీమదేవర పల్లి ప్రభాతవార్త జనవరి 08:** మండలంలో కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి నూతన కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అన్నారు. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి సూచన మేరకు మండలంలోని రత్నగిరి, వంగర, భీమదేవరపల్లి, మంగళగిరి, బోల్లోని పల్లి గ్రామాలలో నూతన కమిటీలను గ్రామశాఖ అధ్యక్షులను ప్రోత్స హించేందుకు నూతన కమిటాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి బోజ్జపురి అశోక్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కేతిరి లక్ష్మారెడ్డి, మాజీ



సర్పంచ్ వంగ రాంచంద్రం, పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లో చేరడం అంతా మోసం

**చెన్నారావుపేట, జనవరి 8, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరినట్లు ఆ పార్టీ నాయకులు ప్రకటించడం అంతా మోసమని మండలంలోని పదహారుచింతల్‌తండా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు రమేష్‌నాయక్ అన్నారు. తమ గ్రామం నుండి కొంత మంది కార్యకర్తలు బిఆర్‌ఎస్‌లో చేరడంలో నిజం లేదన్నారు. ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకే కార్యకర్తలంతా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారన్నారు. అంతే తప్పా అధికార పార్టీ నాయకులు ఇలా ప్రజా వ్యతిరేక విధానాలను మభ్యపెట్టేందుకే ఇలా చేస్తున్నారన్నారు. నిజా నిజాలు ప్రజలు గమణిస్తున్నారన్నారు. త్వరలోనే మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ వెళుతుందని



ప్రభుత్వ విధానాలను ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేసి పార్టీ విజయానికి పాటుపడుతామన్నారు.

# నేడు దుగ్గొండి మండల సర్వ సభ్య సమావేశం

**దుగ్గొండి, జనవరి 8, ప్రభాతవార్త**

నేడే దుగ్గొండి మండల సర్వ సభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న దుగ్గొండి మండల సర్వ సభ్య సమావేశం ఉంటుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

## పురుగులమందు తాగిన విద్యార్థి మృతి

**కేసముద్రం, జనవరి 8, ప్రభాతవార్త**



మండలంలోని గుడితండాలో వారం రోజుల క్రితం పురుగులమందు తాగిన ధర్మసోత్ విష్ణు (16) అనే విదా ్యర్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఎస్ఐ తిరుపతిరావు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గుడితండాకు చెందిన ధర్మసోత్ రాము కుమారుడు విష్ణు 9వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల ఇంటివద్దనే ఉంటున్న విష్ణు తన తల్లిదం డ్రులు పాఠశాలకు వెళ్లమని మందలిస్తారేమోనన్న భయంతో ఈనెల 3న పురుగులమందు తాగాడు. వెంటనే అతన్ని చికిత్సకై మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. బాలుడి తండ్రి రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## టిడిపి మండల అధ్యక్షుడిగా వీరారెడ్డి

**చెన్నారావుపేట, జనవరి 8, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ నూతన మండల కమిటిని ఆదివారం ఏర్పాటు చేసినట్లు టిడిపి అనుబంధ బీసీ సెల్ రాష్ట్ర ఉపాద్యక్షులు అడుప నర్సింగరావు పేర్కొన్నారు. ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నిటు చేయగా అధ్యక్షుడిగా మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన మల్లాడి వీరారెడ్డి ప్రధాన కార్యదర్శిగా చెన్నారావుపేట గ్రామానికి చెందిన అల్లాడి వెంకటనారాయణ ఎన్నికయ్యారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామ స్థాయిలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యకర్తల సహకారంతో పార్టీ అభివృద్ధికి పాటుపడుతామన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమాల్లో కుక్కల సాంబయ్య, రాజాలు, నాంపెల్లి నర్సయ్య, దూడబోయిన బిక్షపతి, శీలం సాంబయ్య, అడుప మహేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన నెక్కొండతండా గ్రామ ఉపసర్పంచ్



**నెక్కొండ, జనవరి 8, ప్రభాతవార్త**

మండలంలోని నెక్కొండతండా గ్రామ ఉపసర్పంచ్ బానోతు రవికుమార్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ తండా క్లస్టర్ ఇంచార్జి లావుడ్య తిరుమల్, చౌహాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షులు సింగం ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్‌కుమార్, నెకొనంకడ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తాడిచెట్టుపైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి8 ప్రభాతవార్త :** స్టేషన్‌ఘన్‌పూర్ మండలం సముద్రాల గ్రామానికిచెందిన కన్నగట్టయ్య అనే గీతకార్మికుడు రోజువారి గీతవృత్తిలో భాగంగా ఆదివారం సాయంత్రం కల్లుగీయడానికి తాటి వనానికి వెళ్లాడు. తాడిచెట్టు ఎక్కి కల్లుగీ స్తున్న క్రమంలో ప్రమాదవశ్యాత్తు మోకుజారి తాటిచెట్టుపైనుంచి కిందపడి తీవ్రగాయాల పాలయ్యాడు. అది గమనించిన స్థానికులు మెరు గైన చికిత్సకోసం బాధితుడిని 108ద్వారా వరంగల్ ఎంజీఎంకు తరలించారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# కంటి సమస్యలు దూరం చేసేందుకు సమిష్టిగా కృషి

## -రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2వ విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతానికి సమిష్టిగా కృషిచేద్దామని రాష్ట్ర అటవీ, పర్యావరణ,న్యాయ,శాస్త్ర సాంకేతిక, దేవాదాయ శాఖ మంత్రి అల్లూరి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తాటియా గార్డెన్స్‌లో కంటి వెలుగు కార్యక్రమం సన్నాహక ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జిల్లా అదనపు కలెక్టరన

రాజేశం, చాహత్‌బాజ్ పాయి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, శాసన మండలి సబ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్‌ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్పలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల కంటి సమస్యలు దూరం చేసేందుకు కృషిచేస్తుందని, ఈనెల 18వ తేదీ నుండి 100 రోజుల పాటు2వ విడత కార్యక్రమంలో ద్వారా రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రణాళికలు రూపొందించి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 12వ తేదీలోగా మండల పరిషత్, మున్సిపాలిటిలలో సమావేశాలు పూర్తిచేయాలని, శిబిరాలపై క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం ద్వారా అందుబాటులో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, కంటి అద్దాలు అందించడం జరుగుతుందని, శస్త్రచికిత్స అవసరం ఉన్న వారికి ఈ కార్యక్రమం తర్వాత ఒక తేదిని నిర్ణయించి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. కంటి వెలుగు శిబిరాల నిర్వహణ



కొరకు రాష్ట్ర వ్యాప్తంగా 950 వైద్యులను నియమించగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు 255 మంది వైద్యులను ఇవ్వడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ప్రతీ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ కంటి వెలుగు 2వ విడత కార్యక్రమం ఈనెల 18 న ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయి ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. వైద్యశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణ కొరకు రూపొందించిన కార్యచరణ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మారుమూల ప్రాంతాలలో సైతం ప్రజలకు తెలిసే విధంగా టాం టాం, ప్లెక్సీలు, ఇరతాత్ర కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణ కొరకు జిల్లాలో 26 బృందాలను రిజర్వే బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇలాంటి ఆటంకాలు లేకుండా కార్యక్రమ నిర్వహణ పూర్తిస్థాయి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే సక్కు మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాల నుండి కార్యక్రమం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛందం సంస్థలు అనేక సేవలు అందిస్తున్నాయని, వారితో చర్చించి కంటి సంబంధిత శస్త్ర చికిత్సలు స్థానికంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, కంటి పరీక్షల కొరకు వచ్చే బృందాలకు తమ పూర్తి సహాయం సహకారాలు అందిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లా గొప్పతనంపై తాను స్వయంగా రాసిన పాటను రాష్ట్ర మంత్రి విడుదల చేశారు. ఈ ఆవిష్కరణపై జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఈ పాటను జిల్లా పౌర సంబంధాల విభాగం, జిల్లా పర్యాటక విభాగం, జిల్లా సాంస్కృతిక సారధి కళాకారుల బృందంతో తెలంగాణకు చెందిన ప్రముఖ కళాకారులు సంగీతం సమకూర్చగా జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతంలో చిత్రీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభాకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, వైద్యాధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

తిర్యాని,ప్రభాతవార్త;



తిర్యాని మండలంలోని పాత సమ్మక్క గద్దెల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భీంరావు (45) అనే కానిస్టేబుల్ మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు తిర్యాని ఎస్సై చుంచు రమేష్ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. తిర్యాని మండలంలోని ఖైరిగూడ గ్రామానికి చెందిన భీంరావు సత్తుపల్లిలోని 15వ బెటాలియన్ టిఎస్‌పిఎస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడని ఇటీవలే సెలవుపై ఇంటికి వచ్చాడని తిరిగి ఆదివారం తన విధులకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా పాత సమ్మక్క గద్దెల వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి క్రిందపడిపోయాడని దీంతో భీంరావు తలకు తీవ్రగాయాలు అయ్యాయని అతనిని 108లో మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా బెల్లంపల్లి వద్ద మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా మృతునికి భార్యతో పాటు ఒక కుమారుడు ఉన్నారు.

## తిర్యానిలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము

తిర్యాని,ప్రభాతవార్త;




తిర్యాని మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988'-1999 సంవత్సరాలలో 9వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక జెడ్పి పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ మహ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్థానిక కుమ్రం భీం చౌరస్తా వద్ద గురువులకు గుస్సాడి నృత్యాలతో స్వాగతం పలికి గురువులతో కలిసి కుమ్రంభీం విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుండి పాఠశాల వరకు డోలు వాయిద్యాలతో సన్నాయిమేళాలతో గురువులను పాఠశాలకు తీసుకుని వచ్చారు. అనంతరం గురువులకు పాదాభిశేకం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకునే రోజుల్లో క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించడం వల్లనే తాము ఈ రోజు సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నామన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి అందించే సేవలు ఎనలేనివన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు గురువులు పూర్వ విద్యార్థులు కలిసి అప్పటి రోజుల్లో మధుర జ్ఞాపకాలను గుర్తు చేసకుంటూ ఎంతో సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీతారం, రాజిరెడ్డి, రాంబాబు, చంద్రయ్య, రాము, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన సత్రంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ బస్టాండ్ ఎదురుగా కోనేరుచారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రంలో ఆదివారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద



పండితులు కమలాకర్ శర్మ, ధర్మపురి వేద పండితులచే నవగ్రహ, మహా మృత్యుంజయ, హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములు ఇరుముడి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని పెద్దవాగు సమీపంలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో స్వాములకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఆలయ ఆవరణంలో ఆలయ అర్చకుడు నాగేశ్వర శర్మ, గురుస్వామి భాస్కర శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి 25 మం ది స్వాములకు ఇరుముడి కట్టారు. 41 రోజుల పాటు కటోర దీక్ష అనంతరం స్వాములు శబరిమలకు బయలుదేరారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కిరణ్ శర్మ, వెంకట్ గౌడ్, చంద్రమోహన్, శ్రీనివాస్, ప్రసాద్, వేణు, వినయ్, వేణు గో పాల్,సంజీవ్, సంతోష్ , తదితరులు పాల్గొన్నారు.

## గౌడకులస్థుల సమావేశం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



పట్టణంలోని ఆర్అర్ఓ కాలనీ, ఈస్గాం రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న రేణుకామాత ఎల్లమ్మ గుడి నిర్మాణము పూర్తికావస్తున్న సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు కోటగిరి రామచందర్‌గౌడ్ ఆధ్వర్యంలో కల్లుడిపోలో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం యొక్క పనలు అంశాలపై చర్చించి తీర్మాణం చేశారు. గుడి నిర్మాణం కోసం స్థలానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఫిబ్రవరి నెలలో ఆలయం ప్రారంబించే విధంగా ఏర్పాట్లను పూర్తిచేస్తామని గౌడ సంఘం అధ్యక్షుడు అన్నారు. ఈ సమావేశంలో రాములుగౌడ్, ప్రకాష్‌గౌడ్, ఎల్లగౌడ్,లక్ష్మినారాయణగౌడ్, వెంకటేశ్వర్లు, రమేష్‌గౌడ్, కృష్ణమోహన్‌గౌడ్, దేవిగౌడ్, నాగేష్‌గౌడ్, సునిల్‌గౌడ్, రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్రం భీం స్మారక క్రీడలు ప్రారంభం

బెజ్జూర్,ప్రభాతవార్త :

బెజ్జూర్ మండలంలోని కుంటలమానేపల్లిలో ఆదివారం సూర్తి జై హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవం సందర్భంగా కుమ్రం భీం స్మారక వాలీబాల్, కబడ్డీ పోటీలను జడ్పీటిసి పంద్రం పుష్పలత, ఎస్ఐ వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత క్రీడల్లో రాణించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సకారాం, కోఆప్షన్ సభ్యులు బషరత్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, భిక్షమయ్య, మోహన్, అజీమ్‌ఖాన్, రమేష్, రాజారాం, క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఆట పట్టిస్తే... ఊచలే...
# ... మహిళలకు అండగా షీటీంలు

**-సదస్సుల ద్వారా విస్తృతంగా అవగాహన**

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

పోకిరీల ఆటకట్టించేందుకు షీటీంలు రంగంలోకి వచ్చాయి. వేధింపులకు గురైన మహిళలు, యువతులు, విద్యార్థినులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. మహిళలను వేధించే వారిని గుర్తిస్తున్నారు. వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తుండగా మరికొందరిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నారు. వ్యాపార ప్రదేశాల్లో పనిచేసే మహిళలను చైతన్యం చేస్తూ వారిలో మనోధైర్యం నింపుతున్నారు. మహిళా రక్షణ కోసం ప్రభుత్వం చేసిన చట్టాలు, వేదింపుల సమయంలో ఎలా తప్పించుకోవాలి, ఎలా సమాచారం ఇవ్వాలనే విషయాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. సిర్పూర్ నియోజకవర్గంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్,కళాశాలలు, పాఠశాలలు గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తున్నారు. జనం రద్దీ ఉన్న ప్రాంతాల్లో సివిల్ డ్రెస్సుల్లో షీటీం బృంద గస్తీ కాస్తున్నారు.

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె.సురేష్‌కుమార్, అడి షనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్ ఆధ్వర్యంలో సిర్పూర్ నియోజకవర్గంలో ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్‌తో పాటు కానిస్టేబుల్‌లు సునిత, రమా షీటీం బృందగా పనిచేస్తున్నారు. కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాల, చింతలమానేపల్లి, పెంచికల్‌పేట్, బెజ్జూర్, దహెగాం పట్టణ, మండల కేంద్రాలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో షీటీం సేవలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కళాశాలల్లో, పాఠశాలల్లో, బస్టాండ్ ఏరియాల్లో, గ్రామాల్లోని వివిధ సంఘాల సభ్యులకు అవగాహన కల్పిస్తున్నారు. నేరుగా బాధితుల వద్దకే...సమాచారం అందిస్తే బాధితుల వద్దకే బృందం సభ్యులు చేరుకుంటారు. సమస్యను వాట్సాప్ చేసినా, క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పంపినా క్షణాల్లో చేరిపోతారు. వివరాలను గోప్యగా ఉంచుతూ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతారు. వేధింపులకు గురయ్యే మహిళలు, యువతులు, విద్యార్థినులు నిర్భయంగా సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. డయల్ 100 , క్యూఆర్ కోడ్ స్కాన్, వాట్సాప్ నంబర్ 9346987215కు ఫిర్యాదు చేయొచ్చని సూచిస్తున్నారు.

**పేర్లు గోప్యంగా ఉంచుతాం : శ్రీనివాస్, షీటీం ఏఆర్ఎస్ఐ, సిర్పూర్ నియోకజవర్గం**

వేధింపులకు గుర య్యే యువ తులు, విద్యార్థినులు షీటీంకు నిర్భయంగా సమా చారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉం చుతాం.



విద్యార్థులు బంగారు భవిష్యతను నాశనం చేసుకోవద్దు. వేధింపులకు గురైతే ధైర్యంగా సమాచారం ఇవ్వాలి.

**అవగాహనకల్పిస్తున్నాం : కరుణాకర్, డీఎస్పీ,కాగజ్‌నగర్**

మహిళలను వేధిస్తే కఠిన చర్య లు తీసు కుం



టాం. ముందు గా ప్రజ లకు అవ గాహన కల్పిస్తున్నాం. పాఠశాల వద్ద, బస్టాం డ్‌ల వద్ద సివిల్ డ్రెస్‌లో తిరు గుతున్నాం. విద్యార్థులను వేధించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

# ప్రజా ప్రయోజనాలను కాపాడడమే బీజేపీ లక్ష్యం

**- రాజకీయాలకతీతంగా సంఘాలు ఐక్యం కావాలి**
**- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

రాష్ట్రంతో పాటు దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇప్పటికప్పుడు గుర్తించి సమస్యల నుంచి ప్రజలను రక్షించడమే బీజేపీ ధ్యేయమని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2023 కాల నిర్ణయం దిక్సూచిని ఆయన విడుదల చేశారు. ఈటెల రాజేందర్‌ను గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పొల్కం లక్ష్మీనారాయణ, బస్సుల విజయ్‌కుమార్, గుండు నరసింహ, పొల్కం ప్రశాంత్ ముదిరాజ్, మహిళా నాయకురాలు నీరజ ముదిరాజ్, గౌరీ శంకర్ ముదిరాజ్, బండి కృష్ణ ముదిరాజ్ తదితరులు ఆయనకు మెమోంటోను అంద జేసి శాలువతో ఘన ంగా సత్కరించారు. అనంతరం ఈటెల రాజేందర్ మాటా ్లడుతూ రాజకీయాలకు అతీతంగా సంఘాలు ఐక్యంగా ముందుకు సాగినప్పుడే ఆ జాతి ప్రయోజనాలు రక్షించ బడుతాయని అందుకు అనుగుణంగా ఆయా సంఘాలకు నాయకత్వం వహిస్తున్న వారు ప్రత్యేక దృష్టితో జాతి ప్రయోజనాల కోసం కృషిచేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. జాతి ప్రయోజనాల పరిరక్షణలో సంఘ నాయకులు ఏ రాజకీయ పార్టీలకు తల వంచకుండా ముందుకు సాగినప్పుడే జాతి ప్రజలకు ఏదైనా ప్రయో జనం చేకూరుతుందని స్పష్టం చేశారు. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో భారతీయ జనతాపార్టీ ముందు వరుసలో ఉంటుందని స్పష్టంచేశారు. రాష్ట్రంలో రైతు ప్రయోజనాలతో పాటు ఉద్యోగ, ఉపా ధ్యాయ, కార్మిక యువజన విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న వారికి తమ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని అన్నారు. ప్రజల సమస్యలపై బీజేపీ పార్టీ తక్షణం స్పందిస్తుందని, తమ పార్టీ ఎళ్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జగన్‌మోహన్ ముదిరాజ్, కొరికి కృష్ణస్వామి సేవా సమితి అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్, నాయకులు తోడేటి సత్యం ముదిరాజ్, మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ ముదిరాజ్, వీకే మహేష్, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఓయు జేఏసీ నాయకులు లక్ష్మీగారి ఆంజనేయులు ముదిరాజ్, తెలంగాణ సంపత్ ముదిరాజ్, భువనగిరి యాదాద్రి జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పిట్టల అశోక్, నిజామాబాద్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జక్కం కార్తీక్, తదితర జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ముదిరాజ్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మహారాష్ట్రలో కారు ప్రమాదం..
# భైంసా యువకుడి మృతి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



మహారాష్ట్రలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రం తుల్జాభవాని మాత దర్శనానికి వెళ్తుండగా నిర్మల్ జిల్లా భైంసా పట ణానికి చెంది న ఓ యువకుడు కారు ప్రమాదంలో మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. భైంసా పట్టణంలోని ఏపీ నగర్‌కు చెందిన అభిషేక్(26) అనే యువకుడు తన నలుగురు స్నేహి తులతో కలిసి శనివారం రాత్రి తుల్జాభవాని మాత దర్శనానికి వెళ్లారు. ఆదివారం తెల్లవారు జామున తుల్జాపూర్ పాత టోల్‌ప్లాజా సమీపంలో కారుకు కుక్క అడ్డురావడంతో దానిని తప్పించే క్రమంలో ప్రమాదం సంభవించిందని తెలిపారు. ఈ ప్రమా దంలో కారు నడు పుతున్న అభిషేక్ అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మరో నలుగురు రాజు, సాయినాథ్, డి.రాజు, విశాల్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. అభిషేక్ మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.



నిర్మల్ వార్త

# కారోబార్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*దహెగాం,ప్రభాతవార్త :*



కారోబార్లకు అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామ పంచాయతీ జిల్లా అధ్యక్షులు జాడి మోరేశ్వర్, సీఐటియూ జిల్లా కార్యదర్శి రాజేందర్‌లు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారోబార్‌లకు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ ,పీఎఫ్‌లు కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ప్రత్యేక స్టేస్ ఇవ్వాలని, సీనియర్లకు ప్రమోషన్‌లు ఇవ్వాలని అన్నారు. జీవో నెం.51ను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం కారోబార్ల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో కార్మికులను అందరిని ఐక్య పరిచి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా మండల నూతన కారోబార్ల కమిటి ఎన్నుకున్నారు. అధ్యక్షులు సందర రమేష్, కార్యదర్శి జుమిడి రవీందర్, గౌరవ అధ్యక్షులు గడ్డంప్రకాష్‌గౌడ్, ఉపాధ్యాక్షులు గుండేటి సాయికృష్ణ, జాడి మల్లయ్య, సహాయ కార్యదర్శులు అజయ్, ఉదయ్,మారుతి, ప్రభాకర్, ప్రచార కార్యదర్శి ఒడిలా రాజన్న, కోశాధికారిగా కామెర రాజ్‌కుమార్; 9 మంది కమిటి సభ్యులను ఎన్నుకున్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న కమలానంద భారతిస్వామి

*ముధోల్, ప్రభాతవార్త :*



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని ఆదివారం రోజు భువనేశ్వర్ పీఠాదిపతి శ్రీ కమలానంద భారతి స్వామిజీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామీజి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ హిందూ దేవుళ్లపై ఎవరైతే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వీటన్నింటిని భక్తి ఉద్యమం ద్వారానే ఎదుర్కొంటామన్నారు.

# బాధిత కుటుంబానికి బీజేపీ నేత మోహన్‌రావు పటేల్ పరామర్శ

*లోకేశ్వరం, ప్రభాతవార్త :*



లోకేశ్వరం మండలంలోని సాద్గామ్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త మోరె చంద్రకాంత్ రామారావు మాతృమూర్తి లక్ష్మీబాయి ఇటీవలే మృతిచెందారు. వారి కుటుంబాన్ని ఆదివారం రోజు బీజేపీ నేత బోస్లే మోహన్‌రావు పటేల్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనవెంట అనిల్ పాటిల్, ముత్యంరెడ్డి, తదితరులు ఉన్నారు.

# వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

*కోదాడ రూరల్, జనవరి 08 ప్రభాతవార్త*

వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ దేశవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో వాసవి క్లబ్ కోదాడ నూతన కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. భావితరాలకు ఉపయోగపడే విధంగా సామాజిక సేవా సంస్థలను స్థాపించిన మహనీయుల ఆలోచనలు అభినందనీయమన్నారు. తోటి వారికి ఎంతో కొంత సేవ చేయాలనే సంకల్పంతో 1996లో మొదలైన వాసవి క్లబ్ సంస్థ నేడు వేలాది మంది సభ్యులతో అభివృద్ధి చెందడం గర్వకారణమన్నారు. ప్రతి వ్యక్తి పేదవాడిగా పుట్టడం తప్పు కాదని, పేదవానిగానే చనిపోవడం సరికాదన్నారు. నూతన కార్యవర్గం గత కార్యవర్గం కన్నా ఎక్కువ సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలవాలన్నారు. వాసవి వనితా క్లబ్‌కు తన వంతు సహకారం అందిస్తానన్నారు. కాగా కోదాడలో వాసవి క్లబ్ కార్యాలయ భవనానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేయగా




తప్పకుండా స్థలం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కోదాడ వాసవి భవన్‌కు లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. మరో ముఖ్య అతిధి జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ వాసవి క్లబ్ నేడు సామాజిక సేవా కార్యక్రమాల్లో జాతీయ స్థాయిలో పేరు సాధించిందన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా వైస్ గవర్నర్ రాచర్ల కమలాకర్ దాతృత్వంతో ఏర్పాటు చేసిన వెట్ గ్రైండర్‌ను పేద మహిళలకు అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐఈసీ ఆఫీసర్ అయితా రాములు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. వాసవి క్లబ్ లక్ష్యం సేవా దృక్పథం అన్నారు. వాసవి క్లబ్ అన్ని రంగాల్లో బలోపేతం కావాలన్నారు. జిల్లా గవర్నర్ వంగవీటి గురుమూర్తి నూతన కార్యవర్గ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్‌రావు, కోశాధికారి వెంపటి ప్రసాద్‌లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీలు విజయశేఖర్, జగిని ప్రసాద్, వైస్ గవర్నర్ రాచర్ల కమలాకర్, మాజీ అధ్యక్షుడు చల్లా లక్ష్మీనర్సయ్య, డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, గరిణె కోటేశ్వరరావు, గరిణె శ్రీధర్, యర్రా శ్రీనివాసరావు, రాయపూడి వెంకటనారాయణ, పబ్బా గీత, యాదా రాణి, ఆర్యవైశ్య పట్టణ ప్రముఖులు, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో ఫైలేరియా క్రిముల గుర్తింపు స్పెషల్ డ్రైవ్

*నడిగూడెం, జనవరి 08 ప్రభాతవార్త*



బోద వ్యాధికారక మైక్రో ఫైలేరియా క్రిములను గుర్తించేందుకు మండల కేంద్రమైన నడిగూడెంలో శనివారం రాత్రి త్రిపురవరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి రక్త నమూనాలను సేకరించినట్లు వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. వీటిని పరిశీలన నిమిత్తం పంపినట్లు తెలిపారు. రాత్రి పూట బోదవ్యాధిగ్రస్తుల సమీప ఇండ్ల చుట్టూ ప్రత్యేక నమూనాలు సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, అంజయ్య, కళావతి, విజయ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా

*అనంతగిరి, జనవరి 08 ప్రభాతవార్త*

గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని కౌండిన్య గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కెఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో కల్లు గీత కార్మికులకు మంజూరైన నూతన లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గతంలో గీత కార్మికుల లైసెన్స్ కొరకు ఎన్నో వ్యయ ప్రయాసలు పడే వారని, నేడు అటువంటి ఇబ్బందులు లేకుండా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రోత్సాహంతో జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహకారంతో తాను అర్హులైన గీత కార్మికులందరికీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికీ లైసెన్స్‌లు మంజూరు చేయిస్తున్నానన్నారు. గత 30 సంవత్సరాలుగా కల్లుగీత కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందజేసేందుకు నిరంతరాయంగా తన వంతు సేవ చేస్తున్నానన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం గీత కార్మికులకు లైసెన్స్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనను గ్రామస్తులు ఘనంగా గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య



గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ఉయ్యాల వీరయ్య, గౌడ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని రాములు, ఉపాధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, గ్రామ ఉపసర్పంచ్ ఎలుగూరి సైదమ్మ, అలవాల వీరయ్య, యూత్ అధ్యక్షుడు ఉయ్యాల నవీన్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీల ఎన్నిక

*చిట్యాల రూరల్, జనవరి 08 ప్రభాతవార్త*



మండల పరిధిలోని చిన్నకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశం శనివారం రాత్రి పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అనుబంధ సంఘాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చొల్లేటి సాయిరాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చుక్క గణేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా కోనేటి కృష్ణయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు అశోక్, కార్యదర్శి దేశపాక మధు, వార్డు సభ్యులు మామిడి నగేష్, సీనియర్ నాయకులు శిరస్సు ముత్యాలు, ఇద్దయ్య, బోయ లింగస్వామి, నరేష్, భూషి, శేఖర్, ఎల్లయ్య, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ కింద నేరడ పాఠశాల ఎంపిక

*చిట్యాల రూరల్, జనవరి 08 ప్రభాతవార్త*

జాతీయ నూతన విద్యా విధానం అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎంశ్రీ) పథకానికి చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎంపికైందని ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గోగీకార్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న వంటశాల, గతంలో ఏర్పాటు చేసిన నీటి ఇంకుడు గుంతలు, తాగునీటి సౌకర్యం, లైబ్రరీ, సేఫ్టీ ప్లడ్జ్, భోదన వసతి ప్రాంగణం, పాఠశాల పరిసరాల పరిస్థితులు, అప్లికేషన్స్‌తో పాటుగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పూర్తి స్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా ఈ పాలసీ లక్షణాలు సాధించే దిశగా పీఎం శ్రీ యోజనలో దేశ వ్యాప్తంగా 14500 పాఠశాలలను పీఎంశ్రీ యోజన పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేశారన్నారు. ఈ పథకంలో పాఠశాలలోని డిజిటల్ భోదనా పద్దతితో పాటు ప్రయోగశాల, గ్రంధాలయంతో పాటు, క్రీడా సౌకర్యాలతో పాటు ఆధునిక మౌళిక వసతులు కల్పించ నున్నారని తెలిపారు. ఈ పథకంలో చిట్యాల కాంప్లెక్స్ పరిధిలోని ఈ పాఠశాల ఎంపిక కావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, బైరెడ్డి మధుమతి, సిఆర్‌పి జానకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

*మర్రిగూడ, జనవరి 07 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో చెన్నకేశవ యూత్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి తండ్రి వేమిరెడ్డి లక్ష్మారెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 21 నుండి నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. మొదటి బహుమతిని మర్రిగూడ తూర్పు తండా జట్టు గెల్చుకుంది. రెండవ బహుమతిని నిర్వాహక జట్టు గెల్చుకుంది. మొదటి బహుమతి కింద రూ. 20600, ద్వితీయ బహుమతి రూ. 15 వేలు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ. 5116 నగదు బహుమతితో పాటు షీల్డ్‌ను వంశీ గెల్చుకున్నారు. వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, పిట్టల శ్రీనివాస్, కొల్కులపల్లి యాదయ్య, దేవరకొండ సత్తయ్య, పగడాల యాదయ్య, పంతంగి సుధాకర్, మహేశ్వరం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి దీక్షలు ప్రారంభం

*శాలిగౌరారం, జనవరి 08 ప్రభాతవార్త*

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రామానుజపురం గ్రామంలో శివరాత్రి దీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పదుల సంఖ్యలో మాలలను ధరించి మండలం రోజుల పాటు కాషాయ దుస్తులు ధరించి దీక్షలో నిమగ్నమై స్వామి వారికి సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగు శేఖర్‌రెడ్డి, యాస శంకర్‌రెడ్డి, మల్లారెడ్డి, మధు, యాదగిరి, సాయి తేజ, జై పాల్, శశిపాల్‌రెడ్డి, గోపయ్య తది తరులు పాల్గొన్నారు.



# వైభవంగా ధనుర్మాస శోభాయాత్ర

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 8 (ప్రభాతవార్త)**

స్థానిక శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామివారి దేవాలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రకాల వాహనాలపై శోభాయాత్రను వేలాదిమంది భక్తులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే పట్టణంలోని ప్రధాన వీధులన్నీ రంగవల్లులతో అందంగా అలంకరించారు. ఈ శోభాయాత్రలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గరుడవాహనంపై సీతాలక్ష్మణసమేత రామచంద్రస్వామి,చిన్న గరుడవాహనంపై ఉభయ దేవేరులైన రుక్మిణి సత్యభామ సమేతవేణుగోపాలస్వామి పల్లకీలో చక్రపెరుమాళ్లు,హనుమంత వాహనంపై ఆంజనేయుడు, శేషవాహనంపై శ్రీమద్రామానుజులు,కల్పవృక్ష వాహనంలో గోదాదేవి అమ్మవారు, అశ్వవాహనంపై శ్రీనమ్మాళ్వారులు, హంస వాహనంపై పేరియాళ్వార్లు, గజవాహనంపై విశ్వక్సేనుడువేంచేసి వేలాది మంది భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధాన వీధులలో 108 దివిటీలతో మహిళల హారతులు, కోలాట భజనలతో వైభవంగా నిర్వహించారు. స్థానిక పొట్టి శ్రీరాములుసెంటర్ వద్ద కోలాటభజనలతో, అన్నమయ్య సంకీర్తనలతో, వేదపఠనంతో ఎదుర్కోలు, తిరుప్పావై, మంగళశాసనం, మంగళహారతులు ఇచ్చారు. తిరిగి దేవేరులు దేవాలయానికి చేరుకున్న తర్వాత నీరాజన మంత్రపుష్పాలతో తీర్థప్రసాదాలు అందించారు. ఈ శోభాయాత్ర కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి,ఒరుగంటి నాగేశ్వరరావు, జక్కుల శంభయ్య, ఎల్ల విజయ్, ఆలయ పాలకవర్గం, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,భక్తులు, పురప్రముఖులు, అధిక



# అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

**చింతలపాలెం జనవరి 8 (ప్రభాతవార్త)**



మండలపరిధిలోని దొండపాడు గ్రామ రెవిన్యూ సహాయకులుగా పని చేస్తున్న నన్నెపంగు తిరపయ్య (65) ఆదివారంఉదయం అనారోగ్యం కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో మరణించారు. ఈయన మృతికి మండలం లోని ఆయా గ్రామాలకు సంబంధించిన రెవిన్యూ సిబ్బంది సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యుల లకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# శ్రీవెంకటేశ్వరునికి వైభవంగా లక్ష పుష్పార్చన

**మేళ్ళచెరువు జనవరి 8 (ప్రభాతవార్త)**



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవ కార్య క్రమాలలో భాగంగా కొంకపాక వెంకటేశ్వరశర్మ సారధ్యంలో లక్ష నామాలతో లక్ష పుష్పాలతో లక్ష పుష్పార్చన మహోత్సవ కార్య క్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు అన్నప్రసాదాలకు, నిత్య పూలకు రూ.లక్ష ఖర్చు చేసిన వెంకటేశ్వరశర్మనుఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నరగిరినాధుని రాఘవాచార్యులు, నర్సింహాచార్యులు, తరుణా చార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణ మాచార్యులు, సర ్పంచ్ వందిళ్లపల్లి శంకరరెడ్డి, సిద్ధం వెంకటరత్నంతోపాటు 21 మంది వేదపండితులు,వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# తండ్రి ఆశయసాధన కోసం తనయుడి తపన

**మర్రిగూడ, జనవరి 08 (ప్రభాతవార్త)**

మర్రిగూడ మండల కేంద్రంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహ నిర్మాణం కోసం ఆదివారం శ్రీకారం చుట్టారు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం మర్రిగూడ బస్టాండ్‌లో నిర్మించిన దిమ్మెపై బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం వ్యవస్థాపకులు పల్లె మల్లేష్, లఫంగి నర్సింహులు దిమ్మెను నిర్మించారు. కొన్ని అనివార్య కారణాలతో విగ్రహాన్ని ఏర్పాటు చేయలేకపోయారు. పల్లె మల్లేష్ తనయుడు జిల్లా ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు పల్లె ప్రవీణ్‌కుమార్ పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆ దిమ్మెపై బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహ నిర్మాణం కోసం ఆదివారం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొన్నేళ్లుగా



జగ్జీవన్‌రామ్ విగ్రహ నిర్మాణం ఆగిపోయినందుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. తక్షణ చర్యలు చేపట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రవీణ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జనార్దన్, పందిరి వినోద్‌కుమార్, వడ్డే చంద్రశేఖర్, మహేష్, పాపయ్య, గిరి, రామస్వామి, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన చల్లమల్ల కృష్ణారెడ్డి

**నాంపల్లి, జనవరి 08 (ప్రభాతవార్త)**

టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి ఆదివారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఇందులో భాగంగా వడ్డేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాటుక బాలరాజుకు కిడ్నీ, హృదయ సంబంధ వ్యాధితో బాధపడుతున్నందున రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా మండల కేంద్రంలోని 8వ వార్డులో మహిళా బృందం కోలాట ప్రదర్శనకు కావాల్సిన మెటీరియల్‌కు రూ. 30 వేలు, అదే విధంగా సీనియర్ నాయకులు నాంపల్లి మారయ్యకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం చేశారు. అదే విధంగా నెమలిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్



నాయకులు ఆర్యోగరెడ్డికి, కామిశెట్టి వెంకటయ్య, మహ్మదాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రాంబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆపదలో ఉన్న ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. తెలంగాణ గ్రామీణ కళలకు ఎల్లప్పుడూ మద్దతునిస్తూ ప్రోత్సహించడంలో ముందు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము భిక్షం, గాదెపాక యాదయ్య, సర్పంచ్ దామర యాదగిరి, గాదెపాక వేల్పాద్రి, పానుగంటి వెంకటయ్య, తిప్పన యల్లారెడ్డి, వెంకటరెడ్డి, కోరె శ్రీను, గడ్డం శ్రీను, కాటిక మహేష్, ప్రశాంత్‌కుమార్, ఎదుల్ల కోటేష్, నక్క ఉదయ్‌కుమార్, గాదెపాక నవీన్, గాదెపాక వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాయపర్చినందుకు కేసు నమోదు

**నడిగూడెం, జనవరి 08 (ప్రభాతవార్త)**

మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన యాతాకుల వాలి అదే గ్రామానికి చెందిన వరికుప్పల కళింగరావును కొట్టి గాయపర్చినందుకు గాను ఆదివారం కళింగరావు ఫిర్యాధు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. ఏడుకొండలు తెలిపారు. కేసు విచారణ నిమిత్తం గ్రామానికి వెళ్లిన పోలీసులపై నిందితుడు వాలి దౌర్జన్యానికి పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. అంతే కాకుండా బ్లేడ్‌తో శరీరంపై గాయపర్చుకోగా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి నిందితుడు వాలిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం



**మట్టంపల్లి జనవరి 8 (ప్రభాతవార్త)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మ నాభాచార్యులు, బదరీనారాయణచార్యులు,లక్ష్మీ నర్సింహమూర్తి,

# సిమెంట్ బెంచీలు బహూకరణ

**తిరుమలగిరి జనవరి 8 (ప్రభాతవార్త)**



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో ప్రజల సౌకర్యార్థం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలను గోపాలదాస్ భిక్షం జ్ఞాపకార్థంవారి కుమారుడు రమేష్ సుమలత సహాయంతో బెంచీలు వేయడ జరిగింది. వారికి లయన్స్‌క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామచంద్రంగౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**తిరుమలగిరి జనవరి 8 (ప్రభాతవార్త)**

తిరుమలగిరి మండలశాఖ ఆధ్వర్యంలో 2023 నూతన ఆంగ్ల సంవత్సర కా ్యలెండర్‌ను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి, మున్సిపాల్టీ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందనరెడ్డి, జిల్లాశాఖమాజీ అధ్యక్షులు కృపాకరరెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు కృష్ణమాచారి, లక్ష్మణరావు, తిరుమలగిరి మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఆళ్లకుంట రాములు, అశోక్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ,ప్రధానకార్యదర్శులు తదితరులుపాల్గొన్నారు.



# తై బజార్ తొలగించింది మా హయాంలోనే

## స్ట్రీట్ వండర్స్‌కు ఇన్సూరెన్స్ కల్పిస్తాం
## మేం అధికారంలోకి వస్తే స్ట్రీట్ వండర్స్‌కు లక్ష రూపాయలు అందజేస్తాం
## పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*
స్ట్రీట్ వెండర్స్‌కు ఇబ్బందికరంగా ఉందని గత కాంగ్రెస్ మున్సిపాలిటీ హయాంలో చిట్టి వసూళ్లను తొలగించి రోజు వారి కూలీలను ఆదుకు న్నామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక దేవిశ్రీ గార్డెన్‌లో జరిగిన ఫ్రూట్స్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల వారి సమావేశంలో ముఖ్య అతిథిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒక్క జగిత్యాలలో స్ట్రీట్ వెండర్స్ కోసం (తై బజార్) రోజువారి వసూల్ చిట్టి లేకుండా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, స్ట్రీట్ వెండర్స్‌గా బతుకుతున్న వారందరూ పేదవారని, వారికి రోజువారి చిట్టి వసూల్ భారంగా మారుతుందని, జగిత్యాల మున్సిపాలిటీకి ఇటువంటి ఆదాయం వద్దనుకొని, ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ వచ్చినా తై బజార్ చిట్టి రద్దు పరిచామని అన్నారు. త్వరలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్ట్రీట్ వెండర్స్ బతుకులు మారడానికి ప్రభుత్వ పరంగా లక్ష రూపాయలు ఇప్పించే బాధ్యత నేనే తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి బండ శంకర్, ఫ్రూట్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షెన్న, ఉపాధ్యాక్షులు ఎస్‌కె. ఖదీర్, సమీర్ సెక్రెటరీ ఇమ్రాన్‌తో పాటు పట్టణానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

# 3లక్షలపై కార్మికులకు మెరుగైన వేతనం

## కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతన ఒప్పందం చేస్తాం-కొత్తకాపు లక్ష్మారెడ్డి

*రామగిరి, జనవరి08, ప్రభాతవార్త*
కోల్‌ఇండియా పరిధిలోని వివిధ సంస్థల్లో పని చేస్తున్న సుమారుగా 3లక్షలపై కార్మికుల, అలాగే సింగరేణిలోని 50వేలపై కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం అమలుకు బిఎంఎస్ ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని, అందులో భగంగానే గతంలోని 10వేజ్‌బోర్డులో కన్నా ఈ 11వ వేజ్‌బోర్డులో బేసిక్‌పై మెరుగైన వేతన ఒప్పందంను అమలు చేయడం జరిగిందని భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) జాతీయ బొగ్గు పరిశ్రమల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి (జెబిసిసిఐ సభ్యులు) స్పష్టంచేశారు. వివరాల్లోకి వెళ్ళితే ఆదివారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జి3 ఏరియాకు వచ్చిన బొగ్గు పరిశ్రమల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డికి, ముఖ్య నాయకులకు ముందుగా కల్వచర్ల గ్రామం వద్ద యూనియన్ ధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ఏరియా ఉపాధ్యక్షులు ఆరుకాల ప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి ర్యాలీగా మొదలుకొని సెంటీనరీకాలనీ మీదుగా కార్మికుల పురవీధుల్లోంచి సిఎన్‌సిఓఏ క్లబ్‌కు చేరుకున్నారు. ఈసందర్భంగా 13 డివిజన్‌లకు సంబంధించిన అంశాలపై చర్చించిన ఆయన భవిష్యత్తులో యూనియన్‌ను ఏవిధంగా ముందుగా తీసుకెళ్ళాల్లో ముఖ్య నాయకులకు భోదన చేశారు. ఈక్రమంలో లక్ష్మరెడ్డి యూనియన్‌కి అనుబంధంగా పని చేస్తున్న వివిధ నాయకులను కలుపుకుంటూ ముందుకెళ్లాలన్నారు. సంఘంలో



క్రమశిక్షణతో పని చేస్తున్న వారిని పోత్సహిస్తూ వారి తగిన పదవులను కట్టాబెట్టాలన్నారు. దీంతో యూనియన్ కార్మికుల అవసరాల దృష్ట్యా సంక్షేమం పెంపుకు యూనియన్ చేస్తున్న పోరాటాలను కార్మికులకు వివరించాలన్నారు. విధంగా ప్రతి డివిజన్‌లో క్రమశిక్షణతో పనిచేసే నాయకులు యువ,సీనియర్ తేడాలు లేకుండా గుర్తించాలని నాయకులకు సూచించారు. అదే విధంగా గతంలో జరిగిన 10వేజ్‌బోర్డులో కన్నా ఈసారి జరిగిన ఒప్పందంలో (ఎంజిబి) బేసిక్‌పై 19శాతం అమలు చరిత్రితాత్మకమని అన్నారు. గతంలో జరిగిన పలు వేజ్‌బోర్డుల సమావేశాలకు కమీటిలు వేయడంకే ధర్నాలు, సమ్మె నోటిసులు ఇవ్వనిదే తదితర చేస్తేకానీ వేజ్‌బోర్డుల కమీటీను వేయ్యలేదన్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని 11వ వేతన ఒప్పందంను అతితక్కువ సమయంలో ఎలాంటి ఆందోళన కార్యక్రమాలకు దిగకుండానే చర్చల్లో పాల్గొన్నడం జరిగిందన్నారు. చర్చల్లో శాంతియుతంగా 18నెలల వ్యవధిలోనే 19శాతం వేతన పెరుగదల సాధించామన్నారు. దీంతోపాటు 5సంవత్సరాల కాలపరిమితితో బిఎంఎస్ ప్రత్యేక చొరవ తీసుకొని సాధించడం జరిగిందన్నారు. దీంతో మొదటి క్యాటగిరి కార్మికును నుంచి మొదలుకొని సుమారుగా రూ.7వేలపై నుంచి 12వేలపై బేసిక్ ఆధారంతో పెరగనున్నదని అన్నారు. అదే విధంగా వివిధ అలావెన్స్‌లు పెరుగడం జరుగుతుందన్నారు. అదే విధంగా మళ్ళీ జరుగనున్న జేబీసీసీ సమావేశంలో మెడికల్ స్కీం, పెన్షన్, క్యాండర్ స్కీం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వాటిపై చర్చించి కార్మికుల సంక్షేమంకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతన ఒప్పందంకు, తదితర హక్కులకు జేబీసీసీ సమావేశంలో న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. అదే విధంగా సాయంత్రం అనంతరం తెలంగాణ చౌరస్తా వద్ద భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడంతో ఆ సమావేశంలో పాల్గొన్నా నాయకులు సింగరేణి సంస్థలో జరిగిన వివిధ కుంభకోణాలు బొగ్గు, డీజిల్, ఇసుక, నిధుల తరలింపు తదితర వాటిపై సిబిఐతో విచారించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సింగరేణి కార్మికుల కొరకు సింగరేణి కోల్‌మైన్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) కార్మికుల కొరకు నిరంతరంగా పని చేస్తున్న తీరును వివరించారు. ఈకార్యక్రమాల్లో బిఎంఎస్ కార్యదర్శి పి.మాధవనాయక్ (జెబిసిసిఐ సభ్యులు) బిఎంఎస్ రాష్ట్ర ఇంచార్జి మండ రమాకాంత్, అఖిల భారత ఖాదన్ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పులి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పవన్, మామిడి స్వామి, పున్నమనేని వేణుగోపాల్‌రావు, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, వడ్డేపల్లి కుమార్, పోతరాజు రాజు, గాజుల వెంకటస్వామి, శ్రీధర్ రెడ్డి, వల్లెపు సురేష్, పెండం సత్యనారాయణ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజె(హెచ్-143) ప్లీనరి సమావేశాలకు తరలివెళ్ళిన జర్నలిస్టులు

*కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త :*



హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్టు (హెచ్-143) ఇండియన్ జర్నలిస్టు యూనియన్ ప్లీనరీ సమావేశాలకు కరీంనగర్ జిల్లాలోని జర్నలిస్టులు తరలివెళ్లారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు ప్లీనరీ సమావేశాల పోస్టర్‌ను అవిష్కరించి హైదరాబాద్‌కు తరలివెళ్తున్న జర్నలిస్టుల వాహనాలను ప్రారంభించారు. కరీంనగర్ జిల్లాలో తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్టు (హెచ్ - 143) నాయకులు, జర్నలిస్టులు తదితరులు తరలివెళ్లారు.

# రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లో విద్యార్థులు రాణించాలి

## - డిఇఓ డి.మాధవి

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను నేటి నుంచి మూడు రోజుల పాటు సెయింట్ థామస్ ఉన్నత పాఠశాల కొండాపూర్ నిర్మల్ వేదికగా జరిగే రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లో జిల్లా విద్యార్థులు తమ సృజనాత్మకత, ప్రతిభతో రాణించాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి అన్నారు. ఈ నెల 9 నుంచి 11 తేదీల్లో జరుగనున్న ప్రదర్శనకు తరలివెళ్తున్న 22 మంది విద్యార్థులు, వారి గైడ్ టీచర్లతో కూడిన ప్రత్యేక వాహనంను ఆదివారం పెద్దపల్లి విద్యా వనరుల కేంద్రం వద్ద ఆమె జెండా ఊపి ప్రారంభించి పలు సూచనలు చేశారు. సాంకేతిక బొమ్మలు ప్రధాన ఇతి వృత్తంతో జరిగే ఈ రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్‌లోని ఏడు ఉప అంశాల్లో జూనియర్ విభాగంలో జి.నితేష్, బి.రఘునాథ్, ఎం.ఇంద్రాణి, ఎన్.నిశాంత్, ఐ.రాంచరణ్, ఎ.శ్రీప్రణవి, టి.సాన్వి, సీనియర్ విభాగంలో ఎం.మనీష, టి.కావ్య, ఎండి.అల్మాజ్, షిఫా షకీల్, కె.జెస్విత, ఇ.అమూల్య, ఎ.అజయ్ నాయక్, ఎం.అన్షులు పాల్గొంటున్నారు. బోధనోపకరణాలలో ఐ.సౌమ్య, డి.కౌండిన్యలు పాల్గొంటున్నారని తెలిపారు. అలాగే ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శనకు డి.హర్షిత, ఆర్.సందీప్, కె.ఆకాష్, సిహెచ్.అనిల్, ఎ.నీరజ్ కుమార్, మిలన్ సనాలు వారి వారి గైడ్ టీచర్లతో హాజరవుతున్నారని డిఇఓ పేర్కొన్నారు. ఈ ద్వయ ప్రదర్శనల్లో జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావుతోపాటు 45 మ ంది విద్యార్థి, ఉపాధ్యాయ బృందం పాల్గొంటున్నారని డిఇఓ తెలిపారు.

# రైతు భీమా అందజేసిన బీఆర్ఎస్ సుంకె రవిశంకర్

*కొడిమ్యాల ప్రభాత వార్త:*
కొడిమ్యాల మండలం అప్పారావుపేట గ్రామానికి చెందిన బుర్ర గంగరాజు అనారోగ్యంతవారి కుటుంబానికి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గారు వారి ఇంటికి వెళ్ళి 5 లక్షల విలువ గల రైతు భీమా ప్రొసీడింగ్ ను అందించారు, వారి పేరుతో భూమి ఉండడంతో రైతు భీమాకు అర్హులు కావడంతో వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 5 లక్షల రూపాయల రైతు భీమా ప్రొసీడింగ్ ను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గారు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు అందించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భీమా పథకాన్ని ప్రవేశపెట్టలేదని అన్నారు. రైతుల బాగోగుల గురించి



ఆలోచించేది దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, రైతు చనిపోతే రైతు భీమా పథకం ద్వారా రైతులను ఆదుకున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ ప్రభుత్వమే రైతులకు భీమా ప్రీమియం చెల్లిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఐసి తో ఒప్పందం చేసుకొని సంవత్సరానికి దాదాపుగా మూడువేల కోట్ల రూపాయలు రైతుల తరపున భీమా ప్రీమియం కడుతుందని తెలిపారు, రైతు భీమా పథకం ద్వారా రైతు చనిపోయిన కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని తెలిపారు, రైతుల కోసం రైతు బంధు పథకం ద్వారా సంవత్సరానికి ఎకరానికి 10 వేల రూపాయలు ఇస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ప్రభుత్వం అని అన్నారు, రైతు పండించిన పంటను వారి ఊరిలోనే ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు, రైతుల కోసం రైతు కళ్ళాలు ఇవ్వడం జరిగిందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతు భీమా దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరిగంటి మల్లేశం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కృష్ణారావు, సహకార బ్యాంక్ చైర్మన్ రాజనర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.